




నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
ప్రకాశం
బాపట్ల
శుక్రవారం | 15 ఆగస్టు 2025 | పేజీలు 8


# పేదల ఆరోగ్యానికి ఆర్థిక భరోసా

- ఆర్థిక ఇబ్బందుల్లోనూ ప్రజల ఆరోగ్యానికి పెద్దపీట
- 121 మందికి రూ 60.77 లక్షల సీఎం రిలీఫ్ మంజూరు
- లబ్ధిదారులకు నగదు చెక్కులు పంపిణీ
- కిసాన్ డ్రోన్ పనితీరును పరిశీలించిన మంత్రి డాక్టర్ స్వామి



టంగుటూరు, మేజర్‌న్యూస్: ఆపదలో ఉన్న బాధితులను అదుకోవడంలో తమ ప్రభుత్వం ఎల్లప్పుడూ ముందుంటుందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి అన్నారు. గురువారం తూర్పునాయుడుపాలెంలోని తన క్యాంపు కార్యాలయంలో 121 మంది లబ్ధిదారులకు రూ.60.77 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను మంత్రి పంపిణీ చేశారు. వీటితో పాటుగా బాధితులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ సీఎం చంద్రబాబు రాసిన లేఖను కూడా బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వానికి ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రజల ఆరోగ్యం పట్ల అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు. తమ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి ఇప్పటివరకు కొండపి నియోజకవర్గంలో 631 మంది లబ్ధిదారులకు రూ.5.73 కోట్ల ఆర్థిక సహాయం అందించామన్నారు. పేదలకు ఆరోగ్య పరంగా ఆర్థిక తోడ్పాటు అందించాలన్న సంకల్పంతో రాష్ట్రంలో సీఎం సహాయనిధి నుంచి

మిగతా 6లో



## 79వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు

ఒంగోలు, మేజర్ న్యూస్ : రాష్ట్ర, జిల్లా ప్రజలకు 79వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలను ఉమ్మడి ప్రకాశం జిల్లా మంత్రులు గొట్టిపాటి రవికుమార్, డాక్టర్ డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి, ఎంపి మాగుంట శ్రీనివాసులు, శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్, బీఎన్ విజయ కుమార్, ఇంటూరి నాగేశ్వరరావు, ఉగ్ర నరసింహారెడ్డి, ముత్తుముల అశోక్‌రెడ్డి, కందుల నారాయణరెడ్డి, ఏలూరి సాంబశివరావు, ఎం.ఎం. కొండయ్య, దర్శి ఇన్‌చార్జ్ గొట్టిపాటి లక్ష్మీ, యర్రగొండపాలెం ఇన్‌చార్జ్ గూడూరి ఎరిక్షన్‌బాబు తెలియజేశారు. 1947 ఆగస్టు 15 నుంచి మనం అనుభవి స్తున్న స్వాతంత్ర్య ఫలాలు అనేక మంది సమరయోధులు, మహనీయులు, ప్రజలు 1857 నుంచి బ్రిటీష్ పాలనపై



జరిపిన సుదీర్ఘ పోరాటాలు, త్యాగాల ఫలితమే అన్నారు. ఆ మహోద్య మంలో అనేక పోరాటాలు, త్యాగాలు చేసి అసువులు బాసిన వీరులను స్మరించుకొని, వారికి నివాళులర్పించి, మన దేశాన్ని కాపాడుతున్న సైనికులకు సెల్యూట్ చేస్తూ ప్రతి ఒక్కరూ ఇళ్ళపై జాతీయ పతాకాలను ఎగురవేయాలని కోరారు. దేశ సర్వతోముఖాభివృద్ధికి, ఔన్నత్యానికి, సమగ్రతకు ఎల్లప్పుడు పాటుపడతామని ప్రతినబూనుతూ నేడు స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఆనందంగా జరుపుకోవాలని ప్రజల కు శుభాకాంక్షలు తెలియజేశారు.

## అద్దంకి, కందుకూరులను ప్రకాశంలో చేర్చాలి

### మంత్రివర్గ ఉపసంఘానికి ఎమ్మెల్యే జనార్ధన్ లేఖ

ఒంగోలు, మేజర్‌న్యూస్: జిల్లాలోని గిద్దలూరు, యర్రగొండపాలెం, మార్కాపురం ఒంగోలుకు సుదూరంలో ఉన్నాయని, ఇక్కడి ప్రజలు జిల్లా కేంద్రంలో పనులకు వచ్చే క్రమంలో అవస్థలు పడుతున్నారని ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ మంత్రివర్గ ఉప సంఘానికి లేఖ ద్వారా తెలియజేశారు. ప్రజల అభ్యర్ధనల మేరకు ఎన్నికలకు ముందు సీఎం చంద్రబాబు మార్కాపురం కేంద్రంగా జిల్లా ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చినట్టు గుర్తుచేశారు. అలాగే నెల్లూరు జిల్లాలోని కందుకూరు నియోజకవర్గం, జిల్లా కేంద్రానికి సుమారు 110 కిలోమీటర్లు దూరంలో ఉందని, బాపట్ల జిల్లాలోని అద్దంకి నియోజకవర్గం జిల్లా కేంద్రమైన బాపట్లకు సుమారు 82 కిలోమీటర్ల దూరంలో ఉందని తెలిపారు. అదే ప్రకాశం జిల్లా కేంద్రం ఒంగోలుకు, కందుకూరు సుమారు 42 కిలోమీటర్లు, అద్దంకి సుమారు 43 కిలోమీటర్ల దూరంలో ఉన్నాయన్నారు. ప్రజల అభ్యర్ధనలు, పరిపాలనా సౌలభ్యం కోసం కందుకూరు, అద్దంకి నియోజకవర్గాలను ప్రకాశం జిల్లాలో చేర్చాలని, జిల్లా, మండల, గ్రామ పేర్లు సరిహద్దుల మార్పులపై ఇటీవల ఏర్పాటు చేసిన మంత్రివర్గ ఉప సంఘాన్ని కోరారు.

## వెలుగొండ తూర్పు ప్రధాన కాలువ నుంచి నీటి కేటాయింపుపై మంత్ర డాక్టర్ స్వామి కృతజ్ఞతలు

టంగుటూరు, మేజర్‌న్యూస్ : వెలుగొండ తూర్పు ప్రధాన కాలువ నుంచి పాలేరు, ముసికి నీటి కేటా యింపులు చేసినందుకు సీఎం చంద్రబాబు, మంత్రి నిమ్మల రామా నాయుడుకు మంత్రి డాక్టర్ డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. దీనికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం గురు వారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా మంత్రి స్వామి మాట్లాడు తూ కనిగిరి పరిసర గ్రామాలతో పాటు పొన్నలూరు, మర్రిపూడి, జరుగుమల్లి, సింగరాయకొండ ప్రాంత రైతులకు ఎంతో మేలు జరుగుతుం



దన్నారు. దీంతో పాటు పాలేరుపై ఉన్న సంగమేస్వర ప్రాజెక్ట్, ఈవీ చానల్‌కి ఇది ఉపయోగకరమన్నారు. ఈ నీటి కేటాయింపులతో వర్షాభావ ప్రాంతాలకు సాగు, తాగు నీటి సమస్య పరిష్కారానికి కృషి చేసిన సీఎం చంద్రబాబు నాయుడుకు ఈ ప్రాంత రైతుల తరపున మంత్రి స్వామి కృతజ్ఞతలు తెలియజేశారు.




## రైతు సుఖమే నా కర్తవ్యం

### కనిగిరి ఏఎంసి చైర్మన్‌గా నేడు బాధ్యతలు స్వీకరించనున్న యారవ రమాశ్రీనివాస్

పామూరు, మేజర్‌న్యూస్ : కనిగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా యారవ రమా శ్రీనివాస్ నేడు ఉదయం 10 గంటలకు వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రాంగణంలో బాధ్యతలు స్వీకరించనున్నారు. ఈ సందర్భం రైతు గౌరవానికి ప్రతీకగా నిలిచేలా నియోజకవర్గం అంతా ఒకటిగా రావాలని ఆయన పిలుపునిచ్చారు. రైతు సుఖమే నా ప్రథమ కర్తవ్యంగా ఏఎంసీ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరిస్తున్నానని, నా నియోజకవర్గమంతా ఒకటిగా చేరి రైతు గౌరవానికి నిదర్శనంగా నిలిచేలా సభను విజయవంతం చేయాలని కోరారు. మీ నమ్మకమే నా బలం మీ ఆశీర్వాదమే నా విజయం అని యారవ శ్రీనివాస్ పేర్కొన్నారు.



# ప్రభుత్వ డిగ్రీ కాలేజిలో సహ నిషాముక్తి భారత్ అభియాన్



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: స్థానిక గవర్నమెంట్ డిగ్రీ కాలేజీలో సహ నిషా ముక్తి భారత్ అభియాన్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాలేజీ ప్రిన్సిపాల్ డా.సావిత్రి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో హెల్త్ ఆఫీసర్ పి.హబీబ్ ఖాన్ మాట్లాడుతూ ధూమపానం, మద్యపానం, గంజాయి, డ్రగ్స్ వల్ల యువత మీద చాలా ప్రభావం చూపిస్తున్నాయి. గంజాయి, మత్తు పదార్థాల వల్ల ముఖ్యంగా యువత పెడ ద్రోవ పడుతున్నారని, తల్లిదండ్రులు కూడా గమనించి అప్రమత్తంగా ఉండాలన్నారు. వీటివల్ల కుటుంబాలే నాశనం అవుతాయని ఆరోగ్యాలు చెడిపోవడం జరుగుతున్నాయి. వీటికి ప్రతి ఒక్కరు దూరంగా ఉండాలని విద్యార్థులకు తెలియజేశారు. డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా.సావిత్రి మాట్లాడుతూ ఏ దేశానికైనా యువతే శక్తి. దేశం అభివృద్ధిలో యువత శక్తి ముఖ్యమైన పాత్ర పోషిస్తుందన్నారు. మనము సహ నిషా ముక్తి భారత్ అభియాన్ క్రింద ఐక్యమై సమాజం కుటుంబం, స్నేహితులు మా త్రమే కాకుండా మనం కూడా మాదక ద్రవ్య రహితంగా ఉంటామని ప్రతిజ్ఞ చేయి ంచారు. ఈ కార్యక్రమంలో మహిళా పోలీస్ అనంతలక్ష్మి, ఏఎన్ఎం నాగలక్ష్మి, ఆశా వర్కర్స్, లెక్చరర్స్‌లు, ఫిజిక్స్ విజయబాబు, ఇంగ్లీష్ రమేష్ కుమార్, కెమిస్ట్రీ జయసింహ, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## లంక గ్రామాల రైతులు అప్రమత్తంగా ఉండాలి

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: కృష్ణా నది పరివాహక లంక గ్రామాలకు వరద ముప్పు పొంచి ఉన్న నేపథ్యంలో రైతుల అప్రమత్తంగా ఉండాలని భట్టిప్రోలు మండల వ్యవసాయ అధికారి బి.బ్రహ్మారెడ్డి గురువారం విజయవాడ ప్రకాశం బ్యారేజ్ నుండి 5 లక్షల క్యూసెక్కులకు పైగా వరద నీరు విడుదల అయిన సందర్భంగా,ఆసమాచారం నేపథ్యంలో వ్యవసాయ శాఖ అధికారులు అప్రమత్తమయ్యారు. మండల పరిధిలోని పెదపులివర్రు–చింతమోటు గ్రామాల మధ్య ఉన్న చిన రేవు చప్టాను వారు పరిశీలించారు.ఈ సందర్భంగా ఎఓ మాట్లాడుతూ వరద నీరు బాగా రావటంవల్ల రెండు గ్రామాల మధ్య చప్ట పై రాకపోకలు నిలిచి పోయాయన్నారు.ప్రస్తుతానికి పంటలు ఏమీ ప్రభావితం కాలేదన్నారు. ముంపు ప్రభావిత గ్రామాల రైతులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. పంట పొలాల నుండి నీరు బయటకు పోయే విధంగా దారులు చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా విద్యుత్ మోటార్లను భద్రపరుచుకోవాలని ఆయన సూచించారు.కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి బి.బ్రహ్మారెడ్డి తో పాటు విస్తరణ అధికారులు కారంకి లక్ష్మీప్రసన్న,వి.బుష్,టి.అఖిల,విహెచ్ ఏ గోపిరాజు మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.



## వరద బాధితులకు ముందస్తు సహాయక చర్యలు

భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: భట్టిప్రోలు మండల పరిధిలో ని పెదలంక, పెసరలంక, చింతమోటు గ్రామాలకు వరద ముంపు పొంచి ఉన్న నేపథ్యంలో మండల రెవెన్యూ అధికారి మండల రెవెన్యూ అధికారి మేకా శ్రీనివాసరావు తక్షణ సహాయక చర్యలలో భాగంగా వరద బాధితులకు పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు గురువారం పలు ప్రాంతాలను పరిశీలించడం జరిగింది.వరద బాధితుల పునరావాస కేంద్రాలుగా భట్టిప్రోలు విశ్వశాంతి ఇంగ్లీష్ మీడియం హైస్కూలు, టి.ఏం.రావు ఉన్నత పాఠశాల రెండిటిని గుర్తించడం జరిగింది. ముందస్తుగా పునరావాస కేంద్రాలకు కావలసిన విద్యుత్ దీపాలను,వంట సామాగ్రిని,జనరేటర్ కు కావలసిన ఇంధనమును ఏర్పాటు చేసుకోవడం జరిగిందని విలేకరుల సమావేశంలో తహ సిల్దార్ మేకా శ్రీనివాసరావు తెలిపారు.తహసిల్దార్ వెంట ఇన్చార్జి ఆర్ఐ పి శివరామకృష్ణ,వీఆర్వోలు, రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## దోమలను అరికట్టేందుకు గంబూషియా చేపలు

నగరం, మేజర్‌న్యూస్: దోమల ఉధృతిని అరికట్టేందుకు నీటి నిల్వలు లేకుండా పూర్తిస్థాయిలో జాగ్రత్త తీసికుంటున్నామని ఎంపీడీఓ బి. శ్రీనివాసరావు అన్నారు. గురువారం మండల పరిధిలోని ఈదుపల్లిలో విష జ్వరాలు నివారించేందుకు బావులు, నీటి కుంటల్లో గంబూషియా చేపలు విడుదల చేశారు. ఎంపీడీఓ శ్రీనివాసరావు మాట్లాడుతూ దోమల లార్వాను గంబూషియా చేపలు తిని దోమల ఉధృతిని తగ్గించేందుకు సహాయపడతాయన్నారు. ఇప్పటికే మండలంలో విష జ్వరాలు తగ్గుముఖం పట్టాయని, నగరం సామాజిక ఆరోగ్య కేంద్రంలోనూ జ్వర పీడితులు లేరన్నారు. అనంతరం దోమల నివారణకు ఫాగింగ్ చేయించారు. కార్యక్రమంలో చినమట్లపూడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి పుష్పేంద్రకుమార్, మలేరియా ఇన్‌స్పెక్టర్ యార్లగడ్డ కృష్ణయ్య, పంచాయితీ కార్యదర్శి పి. శ్రీనివాసరావు, ఫీవర్ యూనిట్, సచివాలయ, పంచాయితీ సిబ్బంది, ఆశావర్కర్లు, పాల్గొన్నారు.

## డొంక రోడ్లకు సర్వే చేయించాలి



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: మండలంలోని కృష్ణా నది పరివాహక లంక గ్రామాల్లో ఆక్రమణలకు గురైన డొంక రోడ్లకు తక్షణమే సర్వే నిర్వహించి ఆక్రమణలు తొలగించాలని పెద పులివర్రు గ్రామానికి చెందిన రైతు కొమ్మినేని శ్రీమన్నారాయణ అధికారులకు విజ్ఞప్తి చేశారు. గురువారం స్థానిక సిపిఐ కార్యాల యంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ లంక గ్రామాల్లో పంట భూములకు అనుసంధానంగా ఉన్న డొంక రోడ్లను సుమారు 20 సంవత్సరాల క్రితం అప్పటి శాసనసభ్యులు దేవినేని మల్లికార్జున రావు డొంక రోడ్లకు సర్వే నిర్వహించి హద్దు రాళ్ళను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.గత కొంత కాలంగా డొంక రోడ్లు ఆక్రమణకు గురి కావడంతో రైతులు పంట భూములకు వెళ్లేందుకు ఇబ్బందులు పడు తున్నారని ఈ విషయమై పలుమార్లు రెవెన్యూ అధికారులు దృష్టికి తీసుకు వెళ్లిన ఫలితం లేకపోయిందని ఆయన చెప్పారు. ఈనెల 11వ తేదీన భట్టి మండల తహసిల్దార్ కు సదరు విషయమై వినతిపత్రాన్ని అందించినట్లు శ్రీమ న్నారాయణ తెలిపారు.తక్షణం ఆక్రమణలకు గురైన డొంక రోడ్లకు సర్వే నిర్వహించి ఆక్రమ ణలను తొలగించాలని లేకుంటే తాసిల్దార్ కార్యాలయం వద్ద ఆందోళన కార్యక్రమాలను చేపడతామని శ్రీమన్నారాయణ తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఐ వేమూరి నియోజకవర్గ కార్యదర్శి బండారు శ్రీనివాస రావు,ఏఐవైఎఫ్ అధ్యక్షుడు విష్ణుమొలకల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## పులివెందులలో కూటమిదే విజయం: విస్సాంశెట్టి



చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సొంత నియోజకవర్గం పులివెందులలో కూటమి ప్రభుత్వం అభ్యర్థులు విజయకేతనం ఎగరవేశారని బాపట్ల పార్లమెంట్ అధికార ప్రతినిధి విస్సాంశెట్టి శ్రీనివాసరావు అన్నారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పులివెందుల జడ్పిటిసి ఉప ఉప ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి మా రెడ్డి లతా రెడ్డి ఒంటిమిట్ట తెలుగుదేశం పార్టీ అభ్యర్థి ముద్దు కృష్ణారెడ్డి ఘనవిజయం సాధించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అరాచకం వద్దు అభివృద్ధి ముద్దు అనేందుకు పులివెందుల ఓటర్లు కూటమి ప్రభుత్వం నిలబెట్టిన అభ్యర్థులను ఎన్నికల్లో గెలిపించాలన్నారు. ఏడాది కూటమి సుపరిపాలనకు పులివెందుల ఒంటి మిట్ట ప్రజలు ఇచ్చిన తీర్పు జగన్ కు చెంపపెట్టు లాంటిది అన్నారు. ఓట మిని తట్టుకో లేక మాజీ ముఖ్యమంత్రి జగన్మో హన్ రెడ్డి మార్గమధ్యమాల ద్వారా అసత్య ప్రసారాలు చేస్తున్నారన్నారు. జగన్మోహన్ రెడ్డి రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో పులివెందుల నుంచి గెలవడం అసాధ్యం అన్నారు. ఒక సంవత్సర కాలంలో కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి కార్యక్రమాలకు ఈ ఎన్నికలు నిదర్శనం అన్నారు.

## చిరుతపులి దాడిలో గాయపడిన చిన్నారి



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండలంలోని చిన్నారుట్ల చెంచు గిరిజన గూడెంలో గత అర్ధరాత్రి ఒంటిగంట సమయంలో గూడెంలోని కుడుముల అంజయ్య, రాజేశ్వరి మూడు సంవత్సరాల కుడుముల అంజమ్మచిన్న పాపతో నిద్రిస్తున్న సమయంలో చిరుత పులి చిన్నారి తలను నోటితో పట్టుకొని లాక్కొని వెళ్తున్న సమయంలో తండ్రి అంజయ్యకు మేలుకోరాటంతో అప్రమత్తమైన అంజయ్య వెంటనే పెద్దగా కేకలు వేయగా పాపను చిరుత వదిలి వెళ్ళిపోయింది. పాపకు తల, మెడ భాగాల్లో గాయాలు కావడంతో సుండి పెంట ప్రభుత్వ హాస్పిటల్‌కి తీసుకొని వెళ్లి వైద్యం అందించడం జరిగింది. అయితే గత వారం రోజుల నుండి రాత్రి సమయంలో గూడెంలో చిరుత పులి సంచరిస్తుందని మేకలను, కోళ్లను, ఆవు దూడల ఎత్తుకెళ్లిపోతు ందని చెంచు గిరిజనులు తెలిపారు. తదుపరి, సంఘటన వివరాలు తెలుసుకున్న దోర్నాల ఎస్ఐ వి.మహేష్, వారి సిబ్బంది బాధిత చిన్నారిని మెరుగైన వైద్యం కోసం దోర్నాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ట్రీట్మెంట్ కోసం స్వయంగా సహాయం చేయడంతో పాటు, చిన్నారికి ఆర్థిక సాయం అందించి, వారికి ఫ్రూట్స్‌ను ఇచ్చి పరామర్శించడం జరిగింది. చిరుతపులి దాడిలో గాయపడిన చిన్నారి పరిస్థితిని అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. గ్రామస్థులు, పోలీసులు, వైద్య సిబ్బంది అందరూ కలిసి చిన్నారి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిచారు.



## వివాహ వేడుకలో గాదె మధుసూధన్‌రెడ్డి

పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: మండల కేంద్రంలోని కొత్తపేట లో జరిగిన అశోక్ రెడ్డి హేమ శ్రీ ల వివాహ రిసెప్షన్ కార్యక్రమానికి పర్చూరు నియోజకవర్గ సమన్వయ కర్త, రాష్ట్ర కార్యదర్శి గాదె మధుసూదన రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని అక్షింతలు వేసి ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. గోవతోటి విజయ్, దేగల రవి రెడ్డి, దోమ శ్రీనివాసు రెడ్డి, పులి నాగేశ్వరరావు, బాల శివకృష్ణారెడ్డి, దేగల దుర్గారెడ్డి, పులుగు సుబ్బారెడ్డి, కుంచుల కిరణ్ కుమార్ రెడ్డి, పులుగు గోపి రెడ్డి, పరిశ నాగరాజు రెడ్డి, దొంతిమాను గోపిరెడ్డి, గాదె యువసేన తదితరులు పాల్గొన్నారు.



## తిరంగాతో దేశభక్తి పెంపు

నగరం, మేజర్‌న్యూస్: తిరంగతో వ్యక్తిగత, భావోద్వేగ సంబంధాన్ని ఏర్పరచుకునేందుకు, దేశ నిర్మాణం పట్ల నిబద్ధతకు మార్గదర్శకులుగా మారుస్తుందని స్థానిక శ్రీ వెలగపూడి రామకృష్ణ స్మారక కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ వల్లభనేని బుచ్చయ్యచౌదరి అన్నారు. గురువారం మండల కేంద్రమైన నగరంలో జాతీయ పతాకంతో దేశ ప్రజల అనుబంధాన్ని మరింత పెంచడం కోసం హర్ ఘర్ తిరంగ నిర్వహించారు. కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపల్ పి. శ్రీనివాసరావు, ఎన్‌సీసీ ఆఫీసర్ వి.సాంబమూర్తి, ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ శివయ్య, అధ్యాపకులు ప్రసన్న బాబు, సురేష్ బాబు, ప్రకాష్‌బాబు, వెంకటనారాయణ, పి.అమరేష్‌రెడ్డి, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



## వాహనాలకు ధ్రువీకరణ పత్రాలు కలిగి ఉండాలి : ఎస్సై శివకుమార్

పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని రెడ్డిపాలెం టోల్ గేట్ సెంటర్ నందు వాహనాలను చందోలు ఎస్సై వెంకట శివకుమార్ తనిఖీ చేశారు. వాహనాలకు ప్రతి ఒక్కరు తప్పనిసరిగా ధ్రువీకరణ పత్రాలు కలిగి ఉండాలన్నారు. ఆటోలో ప్రయాణించేటప్పుడు ఎక్కువ మందిని ఎక్కించరాదని ప్రభుత్వ నిబంధనలు విరుద్ధంగా చేస్తే ఎంతటి వారి పైన అయినా చర్యలు తీసుకుంటామని ఆటో డ్రైవర్లకు తెలియజేశారు. అతని వెంట ట్రైనింగ్ ఎస్ఐ రాజ్యలక్ష్మి, సిబ్బంది ఉన్నారు.

# అన్నదాత సుఖీభవ విజయోత్సవ భారీగా వెళ్లిన టిడిపి శ్రేణులు





పొదిలి, మేజర్‌న్యూస్: మార్కాపురం శాసన సభ్యులు కందుల నారాయణరెడ్డి ఆదేశాల మేరకు మార్కాపురంలో జరిగిన అన్నదాత సుఖీభవ విజయోత్సవ ర్యాలీకి గురువారం టిడిపి రాష్ట్ర తెలుగు రైతుకార్యదర్శి ఆవులూరి ఎలమంద ఆధ్వర్యంలో నగర పంచాయతీ పరిధిలోని కంబాలపాడు పంచాయతీ నుండి టిడిపి శ్రేణులు భారీగా తరలి వెళ్లారు. అన్నదాత సుఖీభవ విజయోత్సవ ర్యాలీకి తరలి వెళ్లిన వారిలో మండల యువ నాయకులు ఆవులూరి కోటప్ప నాయుడు, మండల ప్రధాన కార్యదర్శి కాటూరి శ్రీనివాసులు, మాదాల వారి పాలెం సొసైటీ సభ్యులు బత్తిన ఓబయ్య, టిడిపి నాయకులు తదితరులు ఉన్నారు.

**అనిల్ ఆధ్వర్యంలో భారీగా వెళ్లిన టిడిపి శ్రేణులు..**

మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి ఆదేశాల మేరకు మార్కాపురంలో జరిగిన అన్నదాత సుఖీభవ విజయోత్సవ ర్యాలీకి గురువారం టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వరికుంట్ల అనిల్ ఆధ్వర్యంలో మండలంలోని కుంచెపల్లి పంచాయతీ నుండి టిడిపి శ్రేణులు భారీగా తరలివెళ్లారు. అన్నదాత సుఖీభవ విజయోత్సవ ర్యాలీకి తరలి వెళ్లిన వారిలో వరి కుంట్ల డేవిడ్, కుంచేపల్లి గ్రామ పార్టీ అధ్యక్షులు పేరు చిన్న గోవిందరెడ్డి తదితరులు ఉన్నారు.

## బీసీ బాలికల వసతిగృహాన్ని సందర్శించిన డాక్టర్ సాయిశ్రీచరణ్



చిన్నగంజాం, మేజర్‌న్యూస్: విద్యార్థినిలకు ఏవైనా ఆరోగ్య సమస్యలు వస్తే వెంటనే చిన్నగంజాం ప్రభుత్వ వైద్యశాల నందు తనను సంప్రదించి వైద్య పరిక్షలు చేయించుకోని మందులు తీసుకోవాలని వైద్యులు డాక్టర్ పి.సాయిశ్రీచరణ్ విద్యార్థినిలను కోరారు. గురువారం మండలంలోని చిన్నగంజాం గ్రామంలోని బిసి బాలికల వసతిగృహన్ని డాక్టర్ పి.సాయి శ్రీ చరణ్ తన సిబ్బందితో సందర్శించి బాలికలకు వైద్య పరిక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా బాలికలకు సీజనల్ వ్యాధులకు గురికాకుండా తగిన జాగ్రత్తలు, హ్యాండ్ వాష్ గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ హాస్టల్ పరిసరాలు, గదులను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ముఖ్యంగా దోమల ద్వారా వచ్చే వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, హాస్టల్ పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూడాలని సూచించారు. అలాగే, విద్యార్థినిలకు ఏదైనా అనారోగ్యం వస్తే వెంటనే వైద్యుడిని సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ చిరంజీవి, హెల్త్ విజిటర్ ఉల్దా రాణి, హెల్త్ అసిస్టెంట్ మురళి, ఆరోగ్య కార్యకర్తలు పద్మావతి, కల్పన, ఆశాలు, హాస్టల్ వార్డెన్, సిబ్బంది పాల్గొన్నారు.

## పెళ్లి కుమార్తెను ఆశీర్వదించిన టిడిపి నాయకులు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని ఉప్పలపాడు గ్రామంలో మండల పీఏసిఎస్ చైర్మన్ చెరుకుపల్లె వెంకటరెడ్డి కుటుంబానికి చెందిన చెరుకుపల్లె వెంకటేశ్వరరెడ్డి, నాగరత్నం కుమార్తె అఖిలరెడ్డి వివాహం సందర్భంగా గురువారం మండల టిడిపి నాయకులు పలువురు పాల్గొని పెండ్లికుమార్తె అఖిలరెడ్డిని ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు డాక్టర్ బొమ్మనబోయిన వెంగయ్య, యన్.సి.మాలకొండయ్య, యన్.సి.మాలకొండయ్య, పోకల మాల్యాద్రి, రమణారెడ్డి, కె.వెంకటరెడ్డి, ఖాజావలి, మౌలాలిరెడ్డి, వెంకటకొండయ్య, ప్రసాద్, రాజశేఖర్, పలువురు స్థానికులు పాల్గొన్నారు.

## సబ్ కలెక్టర్‌ను కలిసిన రైతు జేఏసీ నాయకులు



ఉలవపాడు, మేజర్ న్యూస్: మండలంలోని కరేడు గ్రామంలో 30వ యాక్టు వెంటనే తొలగించాలని జేఏసీ నాయకులు కందుకూరు సబ్ కలెక్టర్ హిమవంశీ, డి.ఎస్.పి, సీఐని కలిసి గురువారం వినతిపత్రం అందజేశారు. రైతు ఉద్యమ నాయకుడు, 139 బీసీ కులాల జేఏసీ రాష్ట్ర చైర్మన్ మిరియం శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రభుత్వ ఉన్నతాధికారులు ఉన్నది లేనట్లుగా వక్రీకరిస్తూ ప్రకటన చేయటం అధికారులకు తగదని, భూములను రక్షించుకోవటా నికి ఎంతటి త్యాగానికైనా సిద్ధంగా ఉన్నామని సబ్ కలెక్టర్‌కి వివరించటం జరిగినదని, స్పందించిన సబ్ కలెక్టర్ అన్ని విషయాలను పరిశీలించి నిర్ణయం తెలియజేస్తామని తెలిపారని శ్రీనివాసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు నాయకులు బొమ్మిరెడ్డి ప్రవీణ్ రెడ్డి, రైతు కూలీసంఘం నాయకులు ఆర్.మోహన్, పందలపాటి కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి వాలీబాల్‌లో వేటపాలెం గర్ల్స్ హైస్కూల్ విద్యార్థినుల ప్రతిభ



వేటపాలెం, మేజర్‌న్యూస్: వరల్డ్ స్కూల్ వాలీబాల్ ఛాంపియన్ షిప్ పోటీలు 2025 డిసెంబర్ 4 నుండి 13 వరకు చైనాలోని షాంగులు నగరంలో నిర్వహించబడునున్నాయి. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా వారు ఈ పోటీలకు భారత జట్టులో అవకాశం కల్పించేందుకు జాతీయ స్థాయి ఎంపిక పోటీలకు ఏపి నుండి అర్హత, ప్రతిభ కలిగిన విద్యార్థులను ఎంపిక చేసేందుకు ఉమ్మడి ప్రకాశం జిల్లాలో బుధవారం రాష్ట్రస్థాయిలో వాలీబాల్ ఎంపిక పోటీలు నిర్వహించబడ్డాయి. ఈపోటీలలో వేటపాలెం గరల్‌హైస్కూల్‌కు చెందిన కె.గాయత్రి, పి.బిందు ఈనెల 18న విజయవాడలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా వీరిని ప్రధానోపాధ్యాయులు దేవర కొండ సరోజిని, వ్యాయామ ఉపాధ్యాయులు జె.దేవ బిక్షం, జె.శ్రావణి, ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు.

## బిజెపి ఘనంగా తిరంగా ర్యాలీ



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని పి.గుడిపాడులో మండల బిజెపి అధ్యక్షులు బాలినేని. కళ్యాణిరెడ్డి ఆధ్వర్యంలో గురువారం ఘనంగా తిరంగా ర్యాలీ నిర్వహించారు. గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.తిరుపతిస్వామి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు సహకారంతో ఈ తిరంగా ర్యాలీని ఘనంగా నిర్వహించినట్టు ఇందుకు వారికి మండల బిజెపి అధ్యక్షులు కళ్యాణ్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు గుండా శ్రీనివాసరావు, గుడిపాడు ఎంపీటీసీ తాడిపర్తి సుజాత, గ్రామపంచాయతీ కార్యదర్శి ఆర్.జ్యోతి, వీఆర్వో రవికుమార్, పాఠశాల హెచ్ఎం పి.తిరుపతి స్వామి, బిజెపి జిల్లా నాయకులు బాలినేని చెంచి రెడ్డి, మండల బిజెపి ప్రధాన కార్యదర్శి రాంబాబు, గ్రామ వార్డు మెంబర్ మోహన్, ఉపాధ్యాయులు బాపట్ల లక్ష్మీనారాయణ, లక్ష్మీ ప్రసాద్, శ్రీనివాసరావు, శేషగిరిరావు, సూర్య కుమారి, విద్యార్థులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# దోర్నాల - శ్రీశైలం రహదారిపై గిరిజన కుటుంబాలు నిరసన



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: చిన్నారిపట్ల చెంచుగూడెంలో చిరుతపులి దాడి చేసిన ఘటన కలకలం రేపింది. చిన్నారుట్ల చెంచు గూడెంలో బుధవారం అర్ధరాత్రి నిద్రిస్తున్న కుడుముల అంజయ్య, రాజేశ్వరి దంపతులకు చెందిన కుడుముల అంజమ్మ చిన్నారి(3)పై చిరుతపులి దాడి చేసింది. సమీప అడవి నుంచి వచ్చిన చిరుతపులి తల్లి తండ్రిపక్కన నిద్రిస్తున్న చిన్నారిని ఈడ్చుకెళ్లింది. తండ్రికి మేలుకువ వచ్చి కేకలు వేయడంతో చిరుత. గ్రామ శివారులో చిన్నారిని వదిలేసి వెళ్లింది. చిరుతపులి దాడిలో గాయపడిన చిన్నారిని వెంటనే సున్నిపెంట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. సుమారు 70 ఏళ్లకు పైగా చిన్నారుట్ల గూడెంలో నివసిస్తున్నప్పటికి ఐటీడీఏ అధికారులు, ప్రభుత్వం విద్యుత్ సౌకర్యం కల్పించడం లేదని చెంచులు ఆగ్రహం వ్యక్తం చేశారు. దోర్నాల - శ్రీశైలం రహదారిపై వెళుతున్న ఆర్టీసీ బస్సులు, వాహనాలను నిలిపివేసి గంటపాటు నిరసన వ్యక్తం చేశారు. విషయం తెలుసుకున్న దోర్నాల అటవీ, పోలీసుశాఖ, రెవిన్యూ అధికారులు వచ్చి గిరిజనచెంచులతో చర్చించి ఆందోళనను విరమింపజేశారు.

# నేటి నుంచి ఒంగోలు పుస్తక మహోత్సవం



ఒంగోలు, మేజర్‌న్యూస్: నగరంలోని పివిఆర్ బాలుర పాఠశాల ఆవరణంలో ఈనెల 15వ తేదీ నుండి 24వ తేదీ వరకు మూడవ ఒంగోలు పుస్తక మహోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు నిర్వాహ కులు పేర్కొన్నారు. విజయవాడ బుక్ ఫెస్ట్‌సొసైటీ, ఆంధ్రప్రదేశ్ సాంస్కృతికశాఖ, ఆంధ్ర ప్రదేశ్ గంటలయ పరిషత్ ఆధ్వర్యంలో ఈ పుస్తక మహోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు నిర్వా హకులు తెలిపారు. పివిఆర్‌గ్రౌండ్ ఆవరణంలో గురువారం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఏమేస్కో ప్రచురణల ప్రతినిధి విజయకుమార్ మాట్లాడుతూ మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా చిన్నారులు పుస్తక పఠనానికి దూరమవుతున్నారన్నారు. మంచి సమాజానికి పునాదివేయాలని కోరారు. అందులో భాగంగానే అమ్మకాలతో సంబంధం లేకుండా పిల్లలకు పుస్తకాలను మరింత దగ్గర చేసేందుకు ఈపుస్తక మహోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రతి ఒక్క తల్లిదండ్రి తమ పిల్లల్ని తీసుకొని వచ్చి పుస్తక మహోత్సవం లో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. జిల్లాలోని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సాహితీవేత్త పొన్నూరి శ్రీనివాసులు,జన విజ్ఞాన వేదిక నాయకుడు జయప్రకాష్, వెంకటేష్ పాల్గొన్నారు.

## వృద్ధులకు అన్నదానం



తాళ్లూరు, మేజర్‌న్యూస్: జిల్లాలో ప్రసిద్ధిగాంచిన గుంటి గంగమ్మ దేవస్థానం సన్నిధి ప్రాంగణంలో ఉన్న తేజ వయోవృద్ధ ఆశ్రమంలో వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. దివంగత నేత దర్శి మాజీ శాసన సభ్యులు భూచేపల్లి సుబ్బారెడ్డి జయంతి సందర్భంగా వైస్సార్సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పోశం మధుసూదనరెడ్డి ఏర్పాటుచేసిన కార్యక్రమంలో కేక్‌కట్ చేసి పండ్లు పంపిణీ చేసారు. ఆశ్రమంలోని వారికి అన్నదానం చేశారు. మాజీ ఎంపీపీ మోషే, మాజీ జడ్పీటీసీ వెంకటేశ్వరరెడ్డి, శివరాంపురం ఎంపీటీసీ యోహాను, సర్పంచ్ సుబ్బారావు మాజీ సర్పంచ్‌లు వలసరెడ్డి రమణ రెడ్డి, గుజ్జుల యోగిరెడ్డి, మాజీ చైర్మన్ కటకంశెట్టి శ్రీనివాసరావు, పూనూరి దేవదానం, సోము అనిల్‌రెడ్డి, గూడా గోపాల్ రెడ్డి, సంగు కొండారెడ్డి, గుజ్జుల వెంకటేశ్వర రెడ్డి (గోల్డ్ ), గువ్వల శ్రీను వాసులరెడ్డి, అర్జున్ రెడ్డి, వివిధ గ్రామాల నుండి బూచేపల్లి అభిమానులు పాల్గొన్నారు.



## భైరవకోన అభివృద్ధికి ప్రత్యేక కృషి

– ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పర్యాటక శైవక్షేత్రం భైరవకోనకు ప్రభుత్వం నుండి అధిక నిధులు మంజూరు చేసి మరింత అభివృద్ధి చేసి పర్యాటకులకు భక్తులకు అన్నివసతులు కల్పించనున్నట్లు కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. గురువారం ఏ.కొత్తపల్లి గ్రామంలో భైరవకోన నూతన ముఖద్వార నిర్మాణం ఇతర చేయవలసిన ఆధునీకరణ పనుల గురించి నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భైరవకోనను ప్రత్యేకంగా భక్తులకు పర్యాటకులకు కనువిందు కలిగేలా వివిధ అభివృద్ధి పనులను చేపట్టి ఆధునీరించనున్నట్లు రాష్ట్రప్రభుత్వం నుండి అధిక నిధులు మంజూరు చేయించి అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి వెంట మండల టిడిపి అధ్యక్షుడు డాక్టర్ బొమ్మనబోయిన వెంగయ్య, యువనేత మన్నేపల్లి కార్తీక్ నాయుడు, కామనబోయిన వెంకటస్వామి(సర్పంచ్), రుసుం షాన్, కోటిరెడ్డి, నాగూర్, పలువురు పాల్గొన్నారు.



## రోటరీ క్లబ్ నూతన భవన నిర్మాణానికి ఎమ్మెల్యే భూమి పూజ

మార్టూరు, మేజర్‌న్యూస్: మార్టూరు రోటరీ క్లబ్ నూతన భవన నిర్మాణానికి పర్చూరు శాసనసభ్యులు ఏలూరి సాంబశివరావు గురువారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్టూరు పరిసర గ్రామాలలో రోటరీ ద్వారా విస్తృత సేవలు కొనసాగించే ందుకు భవనం చాలా అవసరం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు మాదాల సాంబశివరావు, కార్యదర్శి చెరుకూరి నాగేశ్వరావు, సెక్రెటరీ గోనుగుంట్ల రవికుమార్, జాష్టి వెంకట మోహనరావు,జాష్టి సాంబ శివరావు, తొండెపు ఆదినారాయణ, తాటి నాగేశ్వరావు, కాకోలు వెంకటేశ్వర్లు,ఇంటూరి ఆంజనేయులు, రావి అంకమ్మ చౌదరి, చెన్నూపాటి బసవరాములు, ఎం.కోటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వం ధ్యేయం







వేమూరు(భట్టిప్రోలు) మేజర్‌న్యూస్: రాష్ట్రంలోని రైతు సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అని వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు తెలియజేశారు. గురువారం నియోజకవర్గ కేంద్రం వేమూరులో రైతు సంబరం కార్యక్రమం నిర్వహించారు. అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రైతులకు కూటమి ప్రభుత్వం తొలి విడత అందించిన లబ్ధికి సూచికగా రైతులు ట్రాక్టర్లతో భారీ ర్యాలీ నిర్వహించారు.ర్యాలీ అగ్రభాగాన ఎమ్మెల్యే ఆనందబాబు ట్రాక్టర్ను నడిపారు. అనం తరం ఎన్టీఆర్ పురవేదిక వద్ద చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేసి సభ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆనం దబాబు మాట్లాడుతూ ఇచ్చిన మాట ప్రకా రం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ లో ఇప్పటికే ఐదు పథకాలు అమలు చేయడం జరిగిందన్నారు రేపు మధ్యాహ్నం స్త్రీ శక్తి పథకం ద్వారా ఉచిత బస్సు ప్రయాణం అమలు చేస్తున్నట్టు గుర్తు చేశారు.అన్నదాత



సుఖీభవ పథకం ద్వారా రైతులకు 20వేల రూపాయలు అందించే కార్యక్రమం కూటమి ప్రభుత్వం నిర్వహిస్తుందన్నారు దేశంలో ఎక్కడా లేని విధంగా రైతుల సంక్షేమం కోసం చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని తెలియజేశారు. ముఖ్యంగా వేమూరు నియోజకవర్గంలో డెల్టా ప్రాంతం అయినందున దాదాపు 90 వేల ఎకరాల్లో వరి నాట్లు వేశారన్నారు. రైతులకు కావాల్సిన ఎరువులు,విత్తనాలు అన్ని అందుబాటులో ఉండే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రైతులతో పాటు కౌలు రైతులకు కూడా లబ్ధి చేకూరే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రాజెక్టులు నీటితో కళకళలాడుతున్నా యని,ప్రాజెక్టులు నిండి కిందికి వదలాల్సిన పరిస్థితి ఏర్పడుతున్న దన్నారు. మంచి ప్రభుత్వం, మంచి పాలకులు ఉంటే వాతావరణ పరిస్థితు లు కూడా అనుకూ లంగా ఉంటాయని దానికి ఇదే నిదర్శనం అన్నారు,ఇటువంటి మంచి ప్రభుత్వానికి ప్రజలు మద్దతు ఇవ్వాలని ఆనందబాబు పేర్కొన్నారు. సమావేశంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ గొట్టిపాటి జయ వెంకట పూర్ణకుమారి,పార్టీ నాయకులు జొన్నలగడ్డ విజ యబాబు, శివారెడ్డి,మైనేని మురళీకృష్ణ,రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్య దర్శి తూనుగుంట్ల సాయిబాబా, గాజుల వెంకటసుబ్బయ్య,వాకా ఆనంద శేషు బాబు, అమ్మిశెట్టి కిషోర్,ఉక్కుర్తి నాగయ్య, తదితరులు పాల్గొన్నారు. అనంతరం వ్యవ సాయ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన డ్రోన్ ను ఆయన ప్రారంభించారు.

## పారిశుద్ధ్యం పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

దర్శి, మేజర్‌న్యూస్: ప్రస్తుతం కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో గురువారం దర్శి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి దర్శి పట్టణంలోని సందువారిపాలెంలో పర్యటించారు. ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆ ప్రాంతంలోని డ్రైన్లు పారిశుద్ధ్యం మెరుగుదలకు తీసుకోవాల్సిన చర్యలు సంబంధిత మున్సిపల్ అధికారులను కోరారు. కాలువల్లో ఎప్పటికప్పుడు మురుగును తీయాలని వర్షాల ను దృష్టిలో ఉంచుకొని కాలువలో నీరు నిలబడకుండా చూడాలని పారిశుధ్య పట్ల అప్రమత్తం చేయాలని కోరారు. లేనట్లయితే నీళ్లు నిలబడి మురికిగా ఏర్పడి ప్రజలు రోగాలను భారీ పడే అవకాశం ఉందని ఆమె సూచించారు. అసంపూర్తిగా ఉన్న రోడ్లు డ్రైన్ల నిర్మా ణానికి అంచనాలు రూపొందించి నిర్మాణానికి ప్రభుత్వా నికి నివేదికలు పంపాలన్నారు అదేవిధంగా తాగునీటి సమస్య తలెత్తకుండా సంబంధిత ఇంజనీరింగ్ అధికా రులు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా ప్రజ లు కోరిన విద్యుత్ పోల్స్ వెంటనే నిర్మించాలని సం బంధిత విద్యుత్ శాఖను డాక్టర్ లక్ష్మి ఆదేశించారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మీ మాట్లాడుతూ దర్శి పట్టణంలో పారిశుద్ధ్యనికి అధిక ప్రాధాన్యత నివ్వాలని వారం వారం



పట్టణంలో తాను పర్యటిస్తానని తెలిపారు. ప్రతి వార్డులో ఎప్పటికప్పుడు చెత్తను తొలగించాలని ప్రజల ఆరోగ్యమే సమాజ ఆరోగ్యమని ఆమె వివరిం చారు. వర్షాల సీజన్లో జ్వరాలు వచ్చే అవకాశం కూడా ఉందని సంబంధిత అధికారులు బ్లీచింగ్ చల్లి ఫ్లోర్నేషన్ మున్సిపల్ అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ఈ పర్యటనలో డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీతో పాటు మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, మున్సిపల్ కమిషనర్ మహేష్ ఇతర సిబ్బంది, దర్శి పట్టణ టిడిపి అధ్యక్షులు చిన్న, టిడిపి నాయకులు యస్. వి.రామయ్య, కర్ణ శ్రీను, వాసు, సందువారిపాలెం టిడిపి నాయకులు, మహిళలు ఉన్నారు.




## భారత సేవా రత్న నేషనల్ అవార్డును అందుకున్న సురేష్

భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: భట్టిప్రోలు మండలం పెస ర్లంక గ్రామానికి చెందిన దళిత ఉద్యమకారుడు యన్నం సురేష్ గురువారం పలు అవార్డులను అందుకు న్నాడు. హైదరాబాద్ కళాభారతి లో నీతి ఆయోగ్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వారిచే నిర్ధారించబడిన, మనం ఫౌండేషన్ వారు 79వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని కల్చరల్ ప్రోగ్రామ్స్ జి అవార్డు కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో యన్నం సురేష్ వివిధ రంగాలలో చేసిన సేవలను గుర్తించి ఈ సంస్థ వారు ఆయ నకు"భారత సేవారత్న"నేషనల్ అవార్డు 2025,మరియు గౌరవ "డాక్టరేట్"అవార్డు 2025 అందించారు.

## అన్నదాత సుఖీభవ విజయోత్సవ రైతన్నల సంబరాలు

మార్కాపురం, మేజర్‌న్యూస్: పట్టణంలో పండుగ వాతావరణం లో రైతన్నల ఆధ్వర్యంలో అన్నదాత సుఖీభవ విజయోత్సవ ర్యాలీ భారీ సంఖ్యలో ట్రాక్టర్లతో పట్టణంలోని అల్లూరి పోలేరమ్మ గుడి వద్ద నుండి అగ్రికల్చర్ మార్కెట్ యార్డ్ వద్ద వరకు జరిగింది. అనంతరం మార్కెట్ యార్డులో విజయోత్సవ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి విచ్చేశారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం అన్నదాతలకు సంవత్సరానికి 13 వేల రూపాయలు మాత్రమే చెల్లించారని కానీ తెలుగుదేశం ప్రభుత్వం ఇచ్చిన మాట కట్టుబడి మూడు విడతలుగా సంవత్సరానికి 20వేల రూపాయలు చెల్లిస్తున్నామని అన్నారు. జిల్లాల పునర్విభజనలో గత వైసిపి ప్రభుత్వంలో వెనుకబడిన పశ్చిమ ప్రకాశంకు తీవ్ర అన్యాయం చేశారని తాము మార్కాపురం ప్రత్యేక జిల్లా ఉద్యమం చేస్తుంటే




వైసిపి నాయకులు నిమ్మకు నీరెత్తినట్లు ఉండి పైగా తమను అవహేళన చేశారని అన్నారు. మంత్రివర్గ ఉప సంఘం ఏర్పాటు చేశారని అతి తొందరలోనే మార్కాపురం జిల్లా సకారం అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు, రైతులు, తెలుగుదేశం కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## కరువు రహిత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లక్ష్యం: సీఎం

సూర్య ప్రతినిధి బాపట్ల: ఆంధ్ర ప్రదేశ్ ను కరవు రహిత రాష్ట్రంగా చేయడమే లక్ష్యమని రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. జల వనరులు, నీటిపారుదల అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్లు, సాగునీటి సంఘాల నాయ కులతో అమరావతి నుంచి గురువారం ఆయన వీక్షణ సమావేశం నిర్వహించారు. వీక్షణ సమావేశంలో జిల్లా నుంచి జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి హాజరయ్యారు. భూగర్భ జలాలు పెంచడానికి అధి కారులు, సాగునీటి సంఘాల నాయకులు సంయుక్తంగా కృషి చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి చెప్పారు. సాగు, తాగునీటి చెరువులు, కాల్వలు అన్నింటిని నీటితో నింపాలన్నారు. దేశవ్యాప్తంగా జరుగుతున్న చెరువులు,



కాల్వల మరమ్మతు పనులలో ఏపీ ప్రథమ స్థానంలో నిలిచిందన్నారు. జలవనరులను కాపాడుకోవడంలో సాగు నీటి సంఘాల నాయకులు భాగస్వామ్యం కావాలన్నారు. భూగర్భ జలాలు పెంచితే పర్యావరణం మెరుగుపడుతు ందన్నారు. ఇంచార్జి సంయుక్త కలెక్టర్, డి ఆర్ ఓ జి.గంగాధర్ గౌడ్, జల వనరుల శాఖ ఎస్సీ అబూతలీమ్, ఇంజనీరింగ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.






# బాధితులకు బాసటగా మంత్రి గొట్టిపాటి రవికుమార్

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు, ఎల్ఓసి పంపిణీ – పులివెందుల విజయం ప్రజాస్వామ్య విజయం

## చంద్రబాబు నాయకత్వంలో సూపర్ సిక్స్ అమలు చేస్తున్నాం

పంగులూరు, మేజర్‌న్యూస్: అనారోగ్యంతో బాధపడుతూ ఆర్థిక ఇబ్బందులలో ఉన్న బాధితులను ఆదుకోవడం కోసమే సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులను అంద జేస్తున్నట్లు రాష్ట్ర విద్యుత్‌శాఖమంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. మండలంలోని ముప్పారం గ్రామంలోని పార్టీ కార్యాలయంలో అద్దంకి, కొరిసపాడు, పంగులూరు మండలాల పరిధిలోని వారికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు ఈ సందర్భంగా విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ అద్దంకి నియోజకవర్గంలో ఇప్పటివరకు 1,021మందికి ముఖ్య మంత్రి సహాయ నిధి నుండి ఆర్థిక సహాయం అందించామని దాని ద్వారా వారి ఆరోగ్యాలు మెరుగుపరుచుకున్నారని చెప్పారు. రాష్ట్ర మొత్తం మీద 400కోట్ల రూపాయలు సీఎం సహాయనిధి ద్వారా ప్రజలకు అందించామని అన్నారు.

**సిక్స్ హామీలన్నీ అమలు చేస్తున్నాం**

కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం సూపర్ సిక్స్ ను ఒక్కటి ఒక్కటిగా అమలు చేస్తుందని, అన్ని హామీలను నెరవేర్చే దిశగా ప్రభుత్వం పనిచేస్తుందని రవికుమార్ అన్నారు. ఇప్పటికే పెన్షన్లను 4000 గా పెంచి ఇస్తున్నామని, మూడు నెలల అదనపు డబ్బులు కూడా ఇచ్చామని అన్నారు. స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కలిగించే స్త్రీశక్తి పథకాన్ని, అందిస్తున్నామని, దీని ద్వారా మహిళలు రాష్ట్రమంతా ఉచిత బస్సు ప్రయాణం చేయవచ్చని చెప్పారు. తల్లికి వందనం ద్వారా చదువుకుంటున్న విద్యార్థులందరికీ డబ్బులు వేశామని, అన్నదాత సుఖీభవ కూడా అమలు చేశామని చెప్పారు. ఇవే కాకుండా ఇంకా అనేక పథకాలను కూడా రానున్న కాలంలో ప్రజలకు అందిస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్రంలో జగన్ ప్రభుత్వం రోడ్లను మరిచిపోయిందని, ఓటమి ప్రభుత్వంలో రోడ్లన్నీ బాగుచేస్తున్నామన్నారు. విద్యుత్‌శాఖను పూర్తిగా సర్వనాశనం చేసిన ప్రభుత్వం వైసీపీ అని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యుత్ శాఖను గాడిలో పెట్టామని, ప్రజలందరికీ నాణ్యమైన విద్యుత్తు అందించడమే తమ లక్ష్యమని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 1500 కొత్త ఆర్టిసి బస్సులను కొనుగోలు చేసి ఆర్టీసీకి పూర్వవైభవం తీసుకొచ్చేందుకు చంద్రబాబు నాయుడు పనిచేస్తున్నాడని చెప్పారు. పులకమ్మ ప్రాజెక్టు గేట్లు అన్ని బాగు చేయించామని వ్యవసాయానికి ఇబ్బంది లేకుండా తగిన చర్యలు తీసుకున్నామన్నారు.. అద్దంకిని రెవెన్యూ డివిజన్‌గా మార్చమని ప్రభుత్వాన్ని అడుగుతున్నామని, రెవిన్యూ డివిజన్ దూరంగా ఉండటం వలన అద్దంకి నియోజకవర్గం ప్రజలు ఇబ్బంది పడుతున్న విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చామని అన్నారు. నల్లబర్లి పొగాకు కొనుగోలు విషయం మాట్లాడుతూ ఈ ప్రాంతంలో ప్రభుత్వ గోడౌన్లు మొత్తం పొగాకు చెక్కులతో నిండిపోయాయని, అధికారులు గోడౌన్‌లను పరిశీలిస్తున్నారని, రైతుల దగ్గర ఉన్న పొగాకు మొత్తం ప్రభుత్వం కొంటుందని 20 క్వింటాళ్లు లోపు ఉన్న చిన్న రైతుల పొగాకును ముందుగా కొంటారని రవికుమార్ చెప్పారు. ఈకార్యక్రమంలో మండలంలోని తెలుగుదేశం నాయకులు రావూరి రమేష్ బాబు, కుక్కపల్లి ఏడుకొండలు, చింతల సహదేవుడు, ఓబుల్ రెడ్డి, ముప్పవరం సొసైటీ అధ్యక్షులు అల్లం నేని బ్రహ్మానంద స్వామి, గొట్టిపాటి కాజా స్వామి, మండల పరిషత్ ఉపాధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, నాయకులు మురకొండ సుబ్బారావు, గుర్రం ఆదిశేకర్, వలపర్ల సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

# ఆస్టర్ రమేష్ హాస్పటిల్‌లో 'జీరో కాంట్రాస్ట్ కరోనరీ ఎంజియో ప్లాస్టి'




## జిల్లాలోనే తొలిసారి ఆధునాతమైన చికిత్స

## మీడియాతో హాస్పటిల్ వైద్య బృందం వెల్లడి

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ప్రకాశం జిల్లాలోనే తొలిసారి ఒంగోలు ఆస్టర్ రమేష్ హాస్పటిల్‌లో 'జీరో కాంట్రాస్ట్ కరోనరీ ఎంజియాఓ ప్లాస్టి' ఆధునాత చికిత్సను అందించినట్లు హాస్పటిల్ వైద్య బృందం ప్రకటించింది. గురువారం హాస్పటిల్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వైద్యులు పూర్తి వివరాలను తెలియజేశారు. గుండెకు సంబంధించి రక్తనాళాలలో ఎంజియో ప్లాస్టీ చేసే క్రమంలో సాధారణంగా 100 ఎంఎల్ నుంచి 120 ఎంఎల్ వరకు కాంట్రాస్ట్ ఇవ్వడం జరుగుతుంది. ఈ కాంట్రాస్ట్ కొంత సమయం తర్వాత కిడ్నీలు ద్వారా మూత్రం ద్వారా బయటకు వచ్చేస్తుంది. కిడ్నీ ఫెయిల్యూర్ రోగులకి ఎంజియో ప్లాస్టి చేసే సమయంలో కిడ్నీపై కొంత దుష్ప్రభావం పడి డయాలిసిస్ అవసరం కలిగే అవకాశాలు చాల ఎక్కువ. ఇటువంటి పేషెంట్‌లకు జీరో కాంట్రాస్ట్ కరోనరీ ఎంజియోప్లాస్టి నూతన ప్రక్రియ వలన కిడ్నీలపై ఎటువంటి దుష్ప్రభావం ఉండదు. ఈ సందర్భంగా గుండె వైద్య నిపుణులు డాక్టర్ శివకృష్ణ, డాక్టర్ శబరిగిరీష్ మాట్లాడుతూ 1ఆగస్టు 2025న 67 సంవత్సరాల వృద్ధురాలు గుండెనొప్పి, హార్ట్ ఫెయిల్యూర్‌తో హాస్పిటల్‌లోకి వచ్చారు. ఈమె బిపి, షుగర్, కిడ్నీ ఫెయిల్యూర్‌తో బాధపడుతూ వున్నారు. చికిత్సలో భాగంగా యాంజియోగ్రామం చేసి రెండు గుండె రక్తనాళాల్లో ప్రాణాంతకమైన బ్లాక్స్ గుర్తించడం జరిగింది. ఈమెకి కిడ్నీ ఫెయిల్యూర్ దృష్ట్యా కాంట్రాస్ట్ ఇవ్వకుండా ఆధునికమైన ఇంట్రా వాస్క్యులర్ అల్ట్రా సౌండ్ గైడెడ్ ఎంజియో ప్లాస్టి ద్వారా రెండు రక్తనాళాలలో విజయవంతంగా రెండు కార్డియాక్ స్టెంట్స్ అమర్చామని తెలియజేశారు. ఈ విధమైన జీరో కాంట్రాస్ట్ ఇమేజ్ గైడెడ్ కరోనరీ ఎంజియో ప్లాస్టి ఇప్పటివరకు భారతదేశంలో అతి కొన్ని కార్డియాక సెంటర్స్ నందు మాత్రమే నిర్వహిస్తున్నారని ఇటువంటి అడ్వాన్స్ డ్ ఎంజియో ప్లాస్టి నిర్వహించడానికి హాస్పిటల్ నందు అడ్వాన్స్ డ్ టెక్నాలజీ నైపుణ్యత కలిగిన టీమ్ ఆఫ్ స్పెషలిస్ట్ డాక్టర్స్ ఆవశ్యకత ఉంటుందని తెలియజేశారు. పేషంట్ పూర్తిగా కోలుకున్న సందర్భంగా డిశ్చార్జ్ చేయడం జరిగిందని తెలియజేశారు. హాస్పిటల్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎం.వంశీకృష్ణ మాట్లాడుతూ ఇది మన జిల్లాలో మొట్టమొదటి జీరో కాంట్రాస్ట్ ఎంజియో ప్లాస్టి విజయవంతంగా నిర్వహించి నట్లు తెలియజేశారు. ఈ ప్రక్రియ ద్వారా హృదయ సంబంధిత ఇబ్బందితో బాధపడుతున్న కిడ్నీ వ్యాధిగ్రస్తులకు కాంట్రాస్ట్ ఎలర్జీ ఉన్నవారికి ఎంతగానో సహాయపడుతుందని తెలియజేశారు. ఈ ప్రక్రియలో గుండె వైద్య నిపుణులు డాక్టర్ శబరిగిరీష్, డాక్టర్ శివకృష్ణ, డాక్టర్ సెంథిల్ కుమార్, డాక్టర్ సందీప్ తెలియజేశారు.

# పర్యావరణహిత మట్టి వినాయకుడ్ని పూజిద్దాం

## అవగాహన పోస్టర్‌ను ఆవిష్కరించిన మంత్రి స్వామి




ఒంగోలు, మేజర్‌న్యూస్: పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రజలందరూ రానున్న వినాయక చవితి సందర్భంగా మట్టి వినాయకుడిని పూజించాలని, తద్వారా పర్యావరణాన్ని కాపాడాలని రాష్ట సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి పిలుపు నిచ్చారు. గురువారం తన క్యాంపు కార్యాలయంలో వాలంటీర్ ఎన్విరాన్మెంటల్ ఆర్గనైజేషన్ ప్రచురించిన మట్టి గణపతే మహాగణపతి గోడపత్రికను మంత్రి ఆవిష్కరించారు. ప్రజలు, యువత ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో రసాయన రంగులతో కూడిన విగ్రహాలు వినియోగం వీడి మట్టి విగ్రహారాధన ప్రకృతి ఆరాధనతో సమానమని, వీర భద్రాచారి లాంటి పర్యావరణ పరిరక్షణ కోసం చేస్తున్న కృషి అభినంద నియమనిఅన్నారు. పర్యావరణ పరిరక్షణ సంస్థ చైర్మన్ వీర భద్రాచారి మాట్లాడుతూ ముఖ్యంగా యువత నిమజ్జనం సమయంలో ధ్వని, వాయు కాలుష్య నివారణ చర్యలు తీసుకోవాలని కోరారు. విగ్రహ పరిమాణం భక్తికి కొలమానం కాదని, నిగ్రహంతో చేసే ప్రమాణమే భక్తికి కొలమానమని అన్నారు. ఈకార్యక్రమంలో ఎస్సై నాగమల్లేశ్వర రావు, సంస్థ సభ్యులు దార్ల శ్రీనివాసరావు, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ముందస్తు శ్రీకృష్ణాష్టమి వేడుకలు



నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని ఆక్రిడ్జ్ పాఠశాలలో ముందస్తు శ్రీకృష్ణాష్టమి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. పాఠశాలలో విద్యార్థినీ,విద్యార్థులు చిన్నికృ ష్ణుడు, గోపికల వేషధారణతో ఆకట్టుకున్నారు. అనంతరం చిన్నారులతో ఉట్టికొట్టించడం, గోపికలతో వెన్న చిలికించడం తదిగర ఘట్టాలను నిర్వహించారు. ఈ సందర్భంగా అక్రిడ్జ్ పాఠశాల చైర్మన్ బాలకృష్ణ మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతోపాటు అన్ని రంగాల్లో ముందుండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆక్రిడ్జ్ పాఠశాల చైర్మన్ బాలకృష్ణతో పాటు నాగేశ్వరరావు తదితరు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఒంగోలు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్‌గా రియాజ్



పొదిలి, మేజర్‌న్యూస్: ఒంగోలు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్గా నియమితులైన షేక్ రియాజ్ ను ముల్లా షరీఫా, ముల్లా మన్సూర్, షేక్ మహమ్మద్, ఒగ్గు హేమరాజులు ప్రత్యేకంగా అభినందించారు. ఈ పదవి ద్వారా జిల్లాలో ప్రజలకు మరిన్ని సేవలు అందించాలన్నారు. భవిష్యత్తులో ఇలాంటి మరెన్నో ఉన్నత పదవులు పొంది ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని వారు ఆకాంక్షించారు.

## రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు చాకిచర్ల విద్యార్థులు ఎంపిక



మండలంలోని చాకిచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న ఇద్దరు విద్యార్థులు రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ అండర్-15 వాలీబాల్ సెలక్షన్స్‌కు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.జనార్దన్‌రావు గురువారం తెలిపారు. ఈ నెల 13వ తేదీ ట్రోవ గుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన జిల్లా స్థాయి బాలుర సెలక్షన్స్‌లో ఎంపిక చేసిన ఆరుగురు క్రీడాకారుల్లో పాఠశాలకు చెందిన బి.రాజేష్, వి.మహేష్ మంచి ప్రతిభ కనబరిచి ఈనెల18వ తేదీ విజయవాడలో జరుగు రాష్ట్రస్థాయి సెలక్షన్స్‌కు ఎంపికయ్యారు. రాష్ట్ర స్థాయిలో జరిగే ఎంపికలో రాష్ట్రం నుండి 8 మంది బాలుర క్రీడాకారులను ఎంపిక చేసి జాతీయస్థాయి సెలక్షన్స్‌లో ఆంధ్రప్రదేశ్ తరఫున పాల్గొంటారు. జాతీయస్థాయిలో జరుగు సెలెక్షన్స్‌లో ఇండియా టీం ఎంపిక చేసి డిసెంబర్‌లో చైనాలో జరుగు మొదటి స్కూల్ గేమ్స్ అండర్-15 ప్రపంచస్థాయి వాలీబాల్ టోర్నమెంట్‌లో భారత జట్టు తరఫున పాల్గొంటారని పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు ఓగుబోయిన శ్రీనివాసులు చెప్పారు. రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయులు, పాఠశాల తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ ఆర్.సుధాకర్, గ్రామస్తులు అభినందించారు.

## అయ్యవారిపల్లిలో మూడు వేడుకలకు సిద్ధం

### ఎన్టీఆర్ విగ్రహం, బస్ షెల్టర్, సరస్వతి విగ్రహం

### ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి చేతుల మీదుగా త్వరలో ఆవిష్కరణలు



పామూరు, మేజర్‌న్యూస్: మండలంలోని అయ్యవారిపల్లి గ్రామం ఒకేసారి మూడు చారిత్రక కార్యక్రమాలకు వేదిక కానుంది. అయ్యవారిపల్లి బస్ స్టాప్ వద్ద ఎన్టీఆర్ విగ్రహ ఆవిష్కరణ, ప్రయాణికుల సౌకర్యార్థం బస్ షెల్టర్ ప్రారంభోత్సవం, విద్యా వెలుగుల ప్రతీక సరస్వతి విగ్రహ ప్రతిష్ఠ ఈ మూడు వేడుకలు త్వరలో ఘనంగా జరగనున్నాయి. బస్‌స్టాప్ వద్ద ఎన్టీఆర్ విగ్రహం ప్రతిష్ఠ పూర్తయింది. పరిసరాల అందాల పనులు జరుగుతున్నాయి. గోగడి లక్ష్మమ్మ జ్ఞాపకార్థం గోగడి నరసింహులు సహకారంతో బస్ షెల్టర్ నిర్మాణం ముగింపు దశలో ఉంది. మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో గ్రామస్థుల సహకారంతో సరస్వతి విగ్రహ ప్రతిష్ఠ పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. ఎన్టీఆర్ విగ్రహ ఏర్పాటుకు అయ్యవారిపల్లి, పాబోలు వారిపల్లి గ్రామాల టిడిపి నాయకులు, కార్యకర్తలు శ్రమించగా బస్ షెల్టర్‌కు గోగడి లక్ష్మమ్మ జ్ఞాపకార్థం గోగడి నరసింహులు సహకారం, సరస్వతి విగ్రహానికి గ్రామ ప్రజలు చేయూతనిచ్చారు. కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి చేతుల మీదుగా ఈ మూడు వేడుకలను త్వరలో ఘనంగా నిర్వహించబోతున్నామని అయ్యవారిపల్లి చరిత్రలో ఇవి చిరస్థాయిగా నిలిచే రోజులు అవుతాయి అని అయ్యవారిపల్లి టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షుడు మార్నేని రామకృష్ణ తెలిపారు.

## పులివెందుల, ఒంటిమిట్ట, జడ్పీటీసీల విజయాన్ని కాంక్షిస్తూ టీడీపీ నేతల సంబరాలు



నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్: పులివెందుల, ఒంటిమిట్ట జెడ్పిటిసి ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థులు విజయకేతనంతో గురువారం ఉప్పుగుండూరు ఎన్టీఆర్ విగ్రహం వద్ద ఆ పార్టీ నేతలు బాణాసంచా కాల్చి, స్వీట్లు పంచుకొని, సంబరాలు జరుపుకున్నారు. కూటమి ప్రభుత్వం ప్రజా పాలన చేస్తుందనటానికి సంవత్సరపాలన దాటిన అనంతరం మొట్టమొదటి సారిగా వచ్చిన ఎన్నికల్లో టిడిపి కూటమి విజయకేతనం ఎగురవేయడంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాలనపట్ల ప్రజల్లో సానుకూలత ఉండడానికి గొప్ప నిదర్శనం అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు ఐటిడీపీ అధ్యక్షులు బెల్లం వెంకటేశ్వర్లు, కనగాల కృష్ణ గోగినేని శేషగిరి, రమేష్, మద్దిన బంగారుబాబు, గుమ్మడి చిన్నా, వడ్లమూడి రంగబాబు తదితర టీడీపీ నేతలు ఈ సంబరాలలో పాల్గొన్నారు

## కూటమి ప్రభుత్వంపై ఉన్న నమ్మకమే పులివెందుల విజయం



బల్లికురవ, మేజర్‌న్యూస్: ప్రభుత్వంపై ఉన్న నమ్మకమే పులివెందుల విజయం అని టిడిపి యూనిట్ ఇంచార్జ్ కమతం మంగారావు అన్నారు. జగన్‌పై ఎంత వ్యతిరేకత ఉందో పులివెందుల తీర్పే చెబుతోందని ఆయన వ్యాఖ్యానించారు. పులివెందులలో వైసీపీకి డిపాజిట్ కూడా రాలేదని పేర్కొన్నారు. గతంలో పులివెందులలో ధైర్యంగా ఓట్లు వేసే పరిస్థితులు లేవని తెలిపారు. ప్రభుత్వంపై నమ్మకంతో ప్రజలు స్వేచ్ఛగా ఓట్లు వేశారని వెల్లడించారు. కూటమి ప్రభుత్వంపై ఉన్న నమ్మకమే పులివెందుల విజయమని ఉద్ఘాటించారు. ఈ సందర్భంగా బల్లికురవ మండలం ముక్తేశ్వరం, పంచాయతీ రామాంజనేయ పురం గ్రామంలో గురువారం టీడీపీ నేతలు సంబరాలు చేసుకున్నారు. అలాగే మండల వైసిపి నాయకులు ఇకనైనా కూటమి ప్రభుత్వంపై బురద జల్లే ప్రయత్నాలు మానుకోవాలని మంగారావు హెచ్చరించారు.



## షర్మిల కలసిన చీరాల కాంగ్రెస్ నేతలు

చీరాల రూరల్, మేజర్‌న్యూస్: విజయవాడ కేంద్ర పార్టీ కార్యాలయంలో ఏపిసిసి అధ్యక్షురాలు వైయస్ షర్మిలను చీరాల కాంగ్రెస్ పార్టీ నేతలు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కొద్దిసేపు సమావేశమై చీరాలలో పార్టీ పరిస్థితులపై చర్చించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ బాపట్ల జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మార్పు గ్రెగోరీ, మాజీ ఏఎంసి డైరెక్టర్ కనపర్తి బజ్జి బాబు, గరికపాటి సుధీర్, బొనిగల పేతురు బాబు పాల్గొన్నారు.

## రుద్రభూమిలో శివుని విగ్రహం ప్రతిష్ఠ




సంతమాగులూరు మేజర్ న్యూస్: మండలంలోని సంత మాగులూరు గ్రామంలో అపర కర్మలు చేసుకునేం దుకు నిలువ నీడ లేక గ్రామ ప్రజలు ఇబ్బందులు పడుతు న్నారు మృతి చెందిన శవాన్ని తీసుకు వెళ్ళేందుకు వర్షా కాలంలో స్మశాన ప్రాంతం చెరువును తలిపిస్తుంది గ్రామానికి చెందిన రాష్ట్ర టీడిపి నాయకులు అట్లా చిన్న వెంకటరెడ్డి, పెద వెంకటరెడ్డిలు సమస్యను రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ దృష్టికి తీసుకువచ్చారు వెంటనే స్పందించిన మంత్రి గొట్టిపాటి అంత్యక్రియలు చేసుకునేందుకు ప్రభుత్వం ద్వారా నిధులు ఏర్పాటుచేశారు. కర్మశాలను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు కర్మశాలలో గురువారం శివుని విగ్రహాన్ని ప్రతిష్ఠ కార్యక్రమాన్ని అట్లా పెద వెంకటరెడ్డి కుటుంబ సభ్యులు నిర్వహించారు ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు త్వరలో మంత్రి గొట్టిపాటి కర్మశాలను ప్రారంభిస్తారని తెలిపారు దీనితో సంతమాగులూరు పాత మాగులూరు గ్రామాల కు కర్మ శాల ఎంతగానో ఉపయోగపడుతుందని ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## వివాహ వేడుకలో దద్దాల



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని వెంగపల్లి గ్రామంలో బద్దెపూడి వెలుగొండ రాయుడు - విమ లమ్మ కుమారుడు రవికుమార్ వెడ్స్ లాలసల వివాహ వేడుకకు కనిగిరి వైయస్సార్‌సీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వది ంచారు. ఈ కార్యక్రమంలో గాయం బలరామిరెడ్డి, యక్కంటి శ్రీనివాసులురెడ్డి, మారెళ్ళ వెంకటేశ్వరరెడ్డి, వేసపోగు గురుప్రసాద్, కస్తాల బాలాజీ, కలికాయి నారాయణ, వాకమల్ల రాజశేఖర్ రెడ్డి, సైకం ఏడుకొండలురెడ్డి, వనుకూరి రామిరెడ్డి, ఎలికా తిరుపతయ్య, దారా నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

## పేదల ఆరోగ్యానికి ఆర్థిక భరోసా





**మొదటి పేజీ తరువాయి** రూ.450కోట్లు అందజేయడం జరిగిందన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల మేరకు సూపర్ సిక్స్ పథకంలో భాగంగా ఆగస్టు 15న మహిళలకు ఉచిత బస్సు పథకాన్ని ప్రారంభించనున్నట్లు మంత్రి తెలిపారు. రాష్ట్రంలో వర్షాలు విరివిగా పడుతున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు సూచించారు.

**కిసాన్ డ్రోన్ పనితీరు పరిశీలన**



అనంతరం మంత్రి తన క్యాంపు కార్యాలయంలో జరుగుమల్లి మండలం, చతుకుపాడులోని తారక రామ సిహెచ్‌సి గ్రూపునకు కిసాన్ డ్రోన్‌ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి స్వామి స్వయంగా కిసాన్ డ్రోన్‌ను ఆపరేట్ చేసి డెమో కార్యక్రమంలో పాల్గొన్నారు. కిసాన్ డ్రోన్ యూనిట్ విలువ రూ.9.80 లక్షలు కాగా ఇందులో రూ.7.84 లక్షలు సబ్సిడీ పోనూ, గ్రూప్ వాటాగా రూ.1.96 లక్షలు అని మంత్రి వివరించారు.



## అద్దంకి పురపాలక సంఘం

**Short Tender Notice**

| క్ర. నెం. | టెండరు నోటీసు నెం. & తేది | పనిపేరు | అంచనా విలువ | షెడ్యులు ఖరీదు | ధరావత్తు సొమ్ము | పనిపూర్తి చేయవలసిన కాలము |
|---|---|---|---|---|---|---|
| 1. | 16/2025-26/ E1, Dt: 14.08.2025 | అద్దంకి పురపాలక సంఘము నందు BPS-LRS మరియు 15th FC, General Gunds మరియు వివిధ గ్రాంటుల నుండి పనులు జరుగుచున్నందున సదరు పనుల యొక్క Quality Control పర్యవేక్షణ కొరకు వారి నుండి టెండర్లు ఆహ్వానించడమైనది. | --- | 5000/- | --- | 24 నెలలు |

1. టెండరు షెడ్యూల్స్ మరియు ధరావత్తు చెల్లించుటకు ఆఖరు తేది. 20-08-2025 సాయంత్రం గం. 4.00ల వరకు
2. టెండర్ షెడ్యూల్స్ జారీ చేయు ఆఖరు తేది. 20-08-2025
3. టెండర్ దాఖలుకు ఆఖరు తేది. 21-08-2025 సా॥ 4.00ల వరకు
4. టెండర్లు తెరుచుటకు పరిశీలించుటకు నిర్ణయించిన తేది. 21-08-2025 సమయము సా॥ 4.30 ని॥లకు

సం// కమీషనరు
అద్దంకి పురపాలక సంఘము

వివరములకు : 7331143660

# కష్టాల్లో ఉన్న ప్రజలను ప్రతి ఒక్కరూ ఆదుకోవాలి: ఆర్డీవో



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: విపత్తులు వచ్చిన సమయంలో కష్టాల్లో ఉన్న నిరుపేదలను ప్రతి ఒక్కరూ ఆదుకునేం దుకు ముందుకు రావాలని ఆర్డిఓ గ్లోరియా పిలుపునిచ్చారు. ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో బాపట్ల పట్టణంలోని మూడో వార్డు రాజీవ్ గాంధీ కాలనీలో గిరిజన కుటుంబాలకు ఆర్డీవో గ్లోరియా, తహసిల్దార్ షలీమా, మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి చేతుల మీదగా ఆహార పొట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆర్డీవో గ్లోరియా మాట్లాడుతూ ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో స్నేహితుల ందరూ కలిసి పేదలను ఆదుకోవడానికి ముందుకు రావడం శుభపరిణామం అన్నారు. తీవ్ర వర్షాభావ పరిస్థితులలో ఏటువంటి పనులు చేసుకోలేని పేదలకు ఆహార పొట్లాలు అందించి వారి ఆకలి తీరుస్తున్నారన్నారు. అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఆర్గనైజేషన్ సభ్యులను అభినందిస్తున్నామన్నారు. తహసిల్దార్ షలీమా మాట్లాడుతూ రానున్న రోజుల్లో మరెన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించి పేదలకు అండగా నిలవాలని పేర్కొన్నారు. మంచి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ పేదలకు చేదుడుగా నిలుస్తున్నారు. మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ అనేక సేవా కార్యక్రమాలతో పేదలకు అండగా నిలుస్తున్న స్నేహితులను అభినందిస్తున్నామని, ఆహార పొట్లా లు అందించడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో గౌరవా ధ్యక్షులు వేజెండ్ల శ్రీనివాసరావు, అధ్యక్షులు బండ్రెడ్డి గోపి, కార్యదర్శి బత్తుల యజ్ఞ సురేష్, కోశాధికారి జోగి సువర్ణరాజు, సభ్యులు మద్దిబోయిన గోపి, భీమా కోటేశ్వరరావు, విన్నకోట శ్రీనివాసరావు, బండి శ్రీనివాసరావు, యాలవల శ్రీనివాసరావు, తన్నీరు గోపి, షేక్ సుభాని, సిహెచ్ వెంకటేశ్వం రావు, బండ్రెడ్డి అంకమ్మరావు, శ్రీనివాసరావు, కే రవి, పాల్గొన్నారు.

## రాజ్‌భవన్ నుంచి రిటైర్డ్ ప్రధానో ఉపాధ్యాయులు రామ్ భూపాల్‌రెడ్డికి ఆహ్వానం



గిద్దలూరు, మేజర్‌న్యూస్: భారత ప్రధాన మంత్రి 'మన్ కీ బాత్' కార్యక్రమం ద్వారా జాతీయస్థాయిలో గుర్తించిన 100 మంది విశిష్ట వ్యక్తులలో ఎంపికైన వారిలో మన రాష్ట్రం నుండి రామ్ భూపాల్ రెడ్డి ఒకరు. జాతీయ స్థాయిలో గుర్తింపబడిన సందర్భంగా కేంద్ర ప్రభుత్వం వారు వారి ఫోటోలతో వారు చేసిన విశిష్ట వారి సేవల వివరాలతో ఫోటో ఆల్బమ్‌ను రూపొందించారు. అది ఇటీవల గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ద్వారా రామ్ భూపాల్ రెడ్డి స్వీకరించారు. తాను పదవి విరమణ చెంది మూడు సంవత్సరాల అయినప్పటికీ ప్రభుత్వం నుండి ఎటువంటి పారితోషకము ఆశించకుండా తాను తీసుకొనే పెన్షన్ నుండి సొంత ఖర్చులతో విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ పై అవగాహన కల్పిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించ తలపెట్టిన 'బంగారు బాల్యం' గురించి హాజరైన ప్రముఖులు చక్కగా ప్రసంగించారు.



## మండల పరిషత్ రికార్డులపై అవగాహన

కర్లపాలెం, మేజర్‌న్యూస్: మండల అభివృద్ధి అధికారులు మండలాలలోని ప్రజలకు పారదర్శకంగా మెరుగైన సేవలు అందించడానికి శిక్షణ తరగతులు ఉపయోగపడతాయని ఎంపీడీఓ అద్దురి శ్రీనివాసరావు అన్నారు.బాపట్ల విస్తరణ శిక్షణ కేంద్రం , ఏపీ ఎస్ ఐ ఆర్ డి కమిషనర్ సౌజన్యంతో తిరుపతి ,ప్రకాశం,బాపట్ల ,గుంటూరు,పల్నాడు,ఎన్టీఆర్ ,కృష్ణా జిల్లాల నుంచి 48 మంది ఎంపీడీఓ లకు నెల రోజుల పాటు శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నారు.శిక్షణ కార్యక్రమంలో భాగంగా కర్లపాలెం మండల పరిషత్,ఉపాధిహామీ పథకం, పంచాయతీ కార్యాలయాలను సందర్శించి రికార్డులను పరిశీలన చేసి ,అవగాహన కార్యక్రమంను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈ టి సి విస్తారణాధికారులు సీనియర్ ఫ్యాకల్టీ కె.లలిత,పి.రామకృష్ణ ,ఇంచార్జి ఎంపీడీఓ శ్రీనివాసరావు, ఏ ఓ రజని తదితరులు పాల్గొన్నారు



## స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహిద్దాం

కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం మండల టిడిపి పార్టీ కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు, ఏ ఎం సి వైస్ ఛైర్మన్ ఏపూరి భూపతిరావు, మండల ప్రధాన కార్యదర్శి షేక్ బాజి తెలిపారు. రేపు అనగా శుక్రవారం ఉదయం 9.00 గంటలకు జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఉంటున్నదని కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు విధిగా పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.



## ఘనంగా హర్ ఘర్ తిరంగా

ఉలవపాడు, మేజర్‌న్యూస్: స్థానిక జీవీఎస్‌ఎమ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సుధారాణి ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా కార్యక్రమం గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఈ మూడు రంగుల జెండా మన జాతి గౌరవానికి ప్రతీకని, ప్రతి ఇంటిపై సగర్వంగా ఎగురవేయాలని తెలిపారు. అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు, ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్లు ర్యాలీ నిర్వహించారు.

## భూ సమస్యను పరిశీలించేలా సహకరించాలి



వెల్లిగండ్ల, మేజర్‌న్యూస్: పందువ నాగులవరం రెవెన్యూలో ముసలిపల్లి పొలాలకు వెళ్లే దారిని ఆక్రమించిన వారి వద్ద నుండి తొలగించాలని, గన్నవరం ఎస్సీ బీసీల 8 ఎకరాల భూమిని దౌర్జన్యంగా ఆక్రమించిన రైతు వద్ద నుండి భూ బాధితులకు న్యాయం చేయాలని రాష్ట్ర వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు దడాల సుబ్బారావు బుధవారం రెండు గ్రామాల భూ బాధితులు వినతి పత్రం అందజేశారు. ఈనెల 12, 13న కనిగిరిలో జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం 17 వమహాసభలు జరిగిన సందర్భంగా ఆ మహాసభలకు రాష్ట్ర వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు దడా ల సుబ్బారావు హాజరైన సందర్భంగా రెండు గ్రామాలకు భూబాధితులకు న్యాయం జరిగేటట్లు పరిష్కరించే దానికి సహకరించాలని వార న్నారు. అనంతరం సుబ్బారావు మాట్లాడుతూ వెంటనే వెలిగండ్ల తాసిల్దార్ జోక్యం చేసుకొని భూ బాధితులకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. వినత పత్రం సమర్పించిన వారిలో భూభాధి తులు బొందలపాటి చెన్న కృష్ణమ్మ, దేగ తిరుం తమ్మ ,ఆలమాల కొండ య్య, కాకర్ల నాగయ్య, కాకర్ల శ్రీనివాసులు, దిబ్బ మడుగు చిన్న గంగయ్య, మండల వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి కండే బాలకృష్ణ, ఉపాధ్యక్షులు కొండపోగు భాగ్యం, మండల కమిటీ సభ్యులు గూడూరి సురేష్ బాబు, వెంకట కొండయ్యతదితరులు పాల్గొన్నారు.

# పేదలకు అండగా ఆదర్శ యూత్



కర్లపాలెం, మేజర్‌న్యూస్: విపత్కర పరిస్థితుల్లో కాలవకట్లపై, ఉండడానికి కూడా సరైన నివాసాలు లేని గిరిజన కుటుంబాలకు ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ ఆహార పొట్లాలు అందించడం హర్షణీయమని ఇంచార్జ్ ఎంపీడీవో ఐనంపూడి శ్రీనివాసరావు అన్నారు కర్లపాలెం మండలం కర్లపాలెం గ్రామంలోని లంక కాల్వ కట్ట పై నివసిస్తున్న గిరిజనులకు ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఆహార పొట్లాలు ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఇన్చార్జ్ ఎంపీడీవో మాట్లాడుతూ గత మూడు రోజులుగా ఎడతెరిని వర్షాలకు పనులు లేక ఇబ్బంది పడుతున్న యానాదులకు ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో పంపిణీ చేశారన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్య దర్శి సునీత, ఆర్గనైజేషన్ గౌరవాధ్యక్షులు వేజెం డ్ల శ్రీనివాసరావు, అధ్యక్షులు బండ్రెడ్డి గోపి, కార్యదర్శి బత్తుల సురేష్, కోశాధికారి జోగి సువర్ణరాజు, విన్నకోట శ్రీనివాసరావు, మద్దిబో యిన గోపి, బండి శ్రీనివాసరావు, యలవల శ్రీనివాసరావు, తన్నీరు గోపి,నందిపాటి శ్రీరామ్ సునీల్, బండ్రెడ్డి అంకమ్మరావు, కే రవి, కృష్ణారెడ్డి, భీమా కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# పులివెందులలో టిడిపి జెండా రెపరెప



దర్శి, మేజర్‌న్యూస్: 40 ఏళ్ల రాజారెడ్డి రాజ్యాంగానికి ప్రజల శుభం కార్డు పలికారని, పులివెందుల ఒంటిమిట్ట గెలుపు చంద్రబాబుకు ప్రజలు ఇచ్చిన బహుమతి అని దర్శి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి గొట్టిపాటి లక్ష్మి అన్నారు. కడపలో అరాచక నియంతృత్వ నేతల నుండి ప్రజలు విముక్తి పొందిన పండుగ రోజు ఆగస్టు 15న దేశానికి స్వాతంత్రం వస్తే మనం ఆరోజు ప్రత్యేకంగా పండుగ చేసుకుంటాం. అయితే కడప ప్రజలకు ఒకరోజు ముందుగానే స్వాతంత్రం రావడంతో పండుగలు చేసుకుంటున్నారని ఆమె అన్నారు. 30 ఏళ్ల తర్వాత కడపలో ప్రజాస్వామ్యం గెలిచింది. ఈ సందర్భంగా మాజీ శాసనసభ్యులు నారపుశెట్టి పాపారావు, దర్శి మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, మండల పార్టీ అధ్యక్షులు మారెళ్ళ వెంకటేశ్వర్లు, దర్శి టౌన్ పార్టీ అధ్యక్షులు చిన్న, మున్సిపల్ వైస్ చైర్మన్ గర్నిపూడి స్టీవెన్, కౌన్సిలర్లు, క్లస్టర్లు, యూనిట్, బూత్ ఇంచార్జిలు, వివిధ హోదాలో ఉన్న టిడిపి సీనియర్ నాయకులు, కూటమి నాయకులు, కార్యకర్తలతో కలిసి సంబరాలు చేసుకోవడం జరిగింది.



## చర్చి ప్రతిష్ట విజయోత్సవ సభలో పగడాల

గిద్దలూరు, మేజర్‌న్యూస్: నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పగడాల రంగస్వామి చర్చి ప్రతిష్ట విజయోత్సవ సభలో క్రైస్తవ క్రిస్టియన్ సోదర, సోదరీమణుల ప్రోగ్రాంలో గిద్దలూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పగడాల రంగస్వామి పాల్గొన్నారు.



## గృహప్రవేశ వేడుకల్లో కదిరి పార్థసారథి

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన సిఎస్‌పురం పట్టణానికి చెందిన ఎంపిటిసి మన్నేపల్లి వెంకటసుబ్బమ్మ పెద్దన్న నూతన గృహ ప్రవేశం వేడుకల్లో గురువారం కదిరిబాబురావు విద్యాసంస్థల సెక్రటరీ, కరస్పాండెంట్ కదిరిపార్థసారథి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన సత్యనారాయణస్వామి పూజలో పాల్గొని గృహప్రవేశ వేడుకల సందర్భంగా పెద్దన్న దంపతులకు కుటుంబసభ్యులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కదిరి పార్థసారథి, మేకల చినతిరపతయ్య యాదవ్(బాలు), బొట్లా చిరంజీవి, అహ్మద్, పెద్దన్న కుటుంబ సభ్యులు, వ్యవసాయ కళాశాల సిబ్బంది ఉన్నారు.



## అధికారులందరూ అప్రమత్తంగా ఉండాలి

రేపల్లె, మేజర్‌న్యూస్: కృష్ణా నది కి వరద నీరు ఎక్కువగా రావడంతో అధికారులందరూ సమిష్టి కృషితో ఎలాంటి అవాంతరాలు జరగకుండా చూడాలని తహసీల్దార్ మోర్ల శ్రీనివాసరావు సూచించారు. గురువారం స్థానిక కార్యాలయంలో మండల స్థాయి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ రేపల్లె మండలంలో కృష్ణా నది పరివాహక ప్రాంతంలో ప్రస్తుతం వరద ముంపు ప్రభావిత ప్రాంతాల్లో ఉన్న , ప్రజలందరినీ పునరావాస కేంద్రాలకు తరలించుట వారికి సెంటర్లో కల్పించవలసిన కనీస వసతులు అదే విధంగా వరద ప్రభావిత ప్రాంతాల్లో ఎటువంటి ఆస్తి నష్టం ప్రాణ నష్టం పశు నష్టం జరగకుండా తగు చర్యలు తీసుకోవాలని కోరారు.ఏ విధమైన అంటూ వ్యాధులు ప్రబలకుండా ముందస్తుగా తగు చర్యలు తీసుకోవాలని తాసిల్దారు వారి కార్యాలయం నందు ఏర్పాటుచేసిన కాల్ సెంటర్ కి కాల్ చేసి వరద ఉధృతి పైన సమాచారం అందించాలని అధికారులకు సూచించారు.

సూర్య నేటి దినపత్రిక www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

# పులివెందులలో ప్రజాస్వామ్యం గెలిచింది

### జెడ్పిటిసి ఎన్నికల్లో టిడిపి గెలుపు వైసిపికి గుణపాఠం
### సీఎం చంద్రబాబు పరిపాలనాదక్షతకు నిదర్శనం
### ఇప్పటికైనా జగన్ రౌడీరాజకీయాలు మానుకోవాలి
### ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్



ఒంగోలు, మేజర్‌న్యూస్: పులివెందులలో సుదీర్ఘకాలం తర్వాత ప్రజాస్వామ్యం గెలిచిందని ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ హర్షం వ్యక్తం చేశారు. పులివెందుల జెడ్పీటీసీ ఎన్నికల్లో గెలుపు ముఖ్యమంత్రి చంద్రబాబు పరిపాలనా దక్షతకు నిదర్శనమని గురువారం మీడియాతో మాట్లాడారు. కూటమి ప్రభుత్వం వైపే ప్రజలు ఉన్నారని జగన్ తెలుసుకోవాలన్నారు. రౌడీయిజం చేసి, అరాచకాన్ని సృష్టించి ఎన్నికల్లో గెలవాలని చూస్తే ప్రజలు ఓటు అనే ఆయుధంతో బుద్ధి చెప్పారు. 30 ఏళ్ల తర్వాత పులివెందుల ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటుహక్కును వినియోగించుకుని వైసీపీని నామరూపాలు లేకుండా చేస్తామనే సంకేతాన్నిచ్చారు. రానున్న రోజుల్లో పులివెందుల వైసిపి ఎమ్మెల్యే స్థానం కూడా మా కైవసం అవుతుంది. పులివెందుల జెడ్పీటీసీ గెలుపు కూటమి ప్రభుత్వ పాలనకు ప్రజలు ఇచ్చిన తీర్పు అని హర్షం వ్యక్తం చేశారు.



## ప్యారడైజ్ రెస్టారెంట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే దామచర్ల

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఒంగోలులో కర్నూల్ రోడ్డు పవర్ ఆఫీస్ ఎదురుగా ఏర్పాటు చేసిన పాత ప్యారడైజ్ రెస్టారెంట్‌ను ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ ప్రారంభించారు. ముందుగా నిర్వహకులు దామచర్లను సాదర స్వాగతం పలికారు. ప్రారంభోత్సవం అనంతరం దామచర్ల మీడియాతో మాట్లాడుతూ ఫ్యారడైజ్ రెస్టారెంట్ మంచి రుచులతో నగర ప్రజలు మనస్సును దోచుకోవాలని కోరారు. వ్యాపార రంగం దిన దిన అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రెస్టారెంట్ నిర్వహకులు, ఆ డివిజన్ టిడిపి నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన మాజీమంత్రి శిద్దా



బ్రిటీష్ పాలన నుంచి విముక్తి పొందటానికి నిర్వహించిన జాతీయోద్యమంలో ఎందరో మహాను భావులు, త్యాగధనులు పోరాటాలు చేశారని, దేశ విముక్తి కోసం చేసిన పోరాటం ప్రపంచంలోనే అపూర్వమైనదిగా మాజీ మంత్రి శిద్ధా రాఘవరావు తెలిపారు. దీర్ఘకాలంగా సాగిన పోరాటంలో ఎంతోమంది స్ఫూర్తి ప్రదాతలు అసువులు బాశారని, వారి త్యాగ ఫలితమే ఈ రోజు మనం అనుభవిస్తున్న దేశ సార్వభౌమత్వాన్ని, సమగ్రతను కాపాడుకోవడం మన భాధ్యతగా భావించాలని పేర్కొన్నారు. స్వాతంత్ర్యం కోసం పోరాడిన త్యాగధనులకు నివాళులర్పిస్తూ గర్వంగా త్రివర్ణ పతకానికి సెల్యూట్ చేద్దామని, ప్రతి ఒక్కరికీ శుభాకాంక్షలు తెలియజేశారు.

## సీఎం చంద్రబాబు హామీ అమలు చేసిన డాక్టర్ లక్ష్మి

### రూ.1.50 లక్షలు చెక్కు బాధితుని తల్లికి అందజేత



దర్శి, మేజర్‌న్యూస్: వీరయపాలెంలో సీఎం చంద్రబాబు అన్నదాత సుఖీభవ ప్రారంభోత్సవానికి హాజరైన సందర్భంగా గాళ్ళేపోగు చిన్న యలమంద కుమారుడు పోలియో వ్యాధితో బాధపడుతున్న విషయాన్ని డాక్టర్ లక్ష్మి సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకువెళ్లిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ రూ.1.50 లక్షలు చెక్కును మంజూరు చేశారు. నగదు చెక్కును దర్శిలోని డాక్టర్ లక్ష్మి నివాసంలో తల్లికి అందజేశారు. కార్యక్రమంలో దర్శి మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, వీరయపాలెం నాయకులు కొండలు, నాగేశ్వరావు తదితరులు ఉన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి తొలి ప్రాధాన్యం

### అభివృద్ధికే ప్రథమ ప్రాధాన్యం - పెండింగ్ బిల్లులన్నీ విడుదల చేయండి
### అధికారుల సమీక్షలో ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు



మార్టూరు, మేజర్‌న్యూస్: పర్చూరు నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అగ్రగామిగా నిలిపేలా అద్భుత ప్రణాళికలు అమలు చేస్తున్నామని, అభివృద్ధికి తొలి ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. గురువారం ఎమ్మెల్యే ఏలూరి క్యాంప్ కార్యాలయంలో డ్వామా, పంచాయతీరాజ్ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి మాట్లాడుతూ అభివృద్ధి పనులను నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ వేగవంతం చేయాలని అధికారులు ఆదేశించారు. నాణ్యత పనుల్లో ఎక్కడ రాజీ పడే ప్రసక్తే లేదని పేర్కొన్నారు. 2014బి 19 సంవత్సరం మధ్యలో చేసిన పనుల పెండింగ్ బిల్లులను సత్వరమే మంజూరు చేసేలా చొరవ చూపాలని సూచించారు. అభివృద్ధి సంక్షేమానికి కూటమి ప్రభుత్వం సమ ప్రాధాన్యతనిస్తూ పాలన సాగిస్తుందన్నారు. భవిష్యత్ తరాలకు బాటలు వేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు పక్కా ప్రణాళికతో ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి వేగరం చేస్తున్నారన్నారు. గ్రామాలలో సిసి రోడ్లు డ్రైన్లు మంచినీటికి ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలని అధికారుల ఆదేశించారు.కూటమి ప్రభుత్వం ఏడాదిలో అద్భుత పాలన సాగించిందని, పులివెందుల ప్రజల సైతం కూటమి ప్రభుత్వానికి పట్టం కట్టారని ఎమ్మెల్యే ఏలూరి గుర్తు చేశారు. పులివెందుల ప్రజలు 30 ఏళ్ల తర్వాత ప్రజాస్వామ్యాన్ని చూశారన్నారు. కూటమి ప్రభుత్వానికి పులివెందుల ప్రజలు అపూర్వం మద్దతు తెలిపారన్నారు. కూటమి అభ్యర్థులకు మద్దతు పలికిన పులివెందుల, ఒంటిమిట్ట ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని పరిరక్షణ ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తుందన్నారు. జగన్ పాలనలో దౌర్జన్యం అరాచకం విధ్వంసం రాజ్యమేలుతుందని చంద్రన్న పాలనలో అభివృద్ధి సంక్షేమం పరుగులు తీస్తుందని ఎమ్మెల్యే ఏలూరి పేర్కొన్నారు. ఎన్నికల ముందు ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలన్నిటిని కూటమి ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. అధికారులు ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రథమ ప్రాధాన్యత ఇచ్చి ప్రభుత్వానికి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలన్నారు. ఈ సమీక్ష సమావేశంలో డ్వామా పిడి విజయలక్ష్మి, పంచాయతీరాజ్ డిఈ ఆదినారాయణ, ఆర్డబ్ల్యూఎస్ డిఈ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# భూగర్భజల పెంపుపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

### నీటి సంరక్షణ నిర్మాణాలను త్వరగా పూర్తి చేయాలి – వీడియో కాన్ఫరెన్స్‌లో సీఎం చంద్రబాబు ఆదేశం





ఒంగోలు, మేజర్‌న్యూస్:భూగర్భ నీటి మట్టాన్ని పెంచేలా నీటి సంరక్షణ నిర్మాణాలను త్వరగా పూర్తి చేయటంపై మరింత దృష్టి సారించాలని ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశించారు. భూగర్భ నీటిమట్టం పెంపు, సమర్థంగా వరద నీటి నిర్వహణపై గురువారం ఆయన అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. తన క్యాంపు కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియాతో పాటు జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణ, డిఆర్ఓ బి.చినఓబులేసు, ఇరిగేషన్ ఎస్.ఈ వరలక్ష్మి ఈవీడియో కాన్ఫరెన్సు లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ పంటలకు అవసరమైన నీటి భద్రత కల్పించడానికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు చెప్పారు. నీటి సంరక్షణ కట్టడాలను పూర్తి చేయడం ద్వారా అధిక వర్షాలు కురిసినప్పుడు భూమిలో తేమ పెరిగి తరువాతి ఏడాది ఆశించిన స్థాయిలో వర్షాలు పడకపోయినా పంటలను కాపాడుకునే వీలు ఉంటుందన్నారు. ఆయా జిల్లాలోని భూగర్భ నీటిమట్టం, తదితర వివరాలను ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ప్రస్తావించారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని పరిస్థితిని వివరించారు. స్థానిక పరిస్థితులకుతోడు పరిమితికి మించి భూగర్భ నీటిని వినియోగించడం వలన పశ్చిమ ప్రాంతంలో భూగర్భ నీటిమట్టం పడిపోయిందన్నారు. ఈ పరిస్థితిని మెరుగుపరచడం పై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. నీటి నిర్వహణపై ఇక నుంచి రెండు వారాలకు ఒకసారి తాను వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిస్తానని కలెక్టర్లకు ఆయన చెప్పారు. ఈ సమావేశంలో ఇరిగేషన్ అధికారులతో పాటు సాగునీటి సంఘాల చైర్మన్లు, వైస్ చైర్మన్లు పాల్గొన్నారు.

# పెండింగ్ బిల్లుల సమస్య పరిష్కరిస్తా: గొట్టిపాటి లక్ష్మి

దర్శి, మేజర్‌న్యూస్: దర్శిలోని తన నివాసంలో గురువారం మహాత్మా గాంధీ ఉపాధి హామీ అధికారులు సిబ్బంది, పంచాయతీరాజ్ సిబ్బంది, మండల అభివృద్ధి సిబ్బందితో దర్శి తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి సమీక్ష నిర్వహించారు. నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాల పురోగతి అడిగి తెలుసుకున్నారు. అభివృద్దే ధ్యేయంగా నడుస్తున్న మన కూటమి ప్రభుత్వంలో ప్రజలకు అవసరమైన అభివృద్ధి కార్యక్రమాలు తక్షణమే పూర్తి చేయాలని ఆమె అధికారులను కోరారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం ఏర్పడ్డ 15 నెలల కాలంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల పనుల పురోగతిని సమీక్షించారు. త్వరితగతిన పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. అభివృద్ధి పనుల పై అధికారులు కూడా ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ నాణ్యత పట్ల రాజీ పడవద్దు అని ఆమె స్పష్టం చేశారు. సంబంధిత పనుల అంచనాలు నిధుల విడుదలపై అధికారులు అడిగి తెలుసుకున్నారు. నిధుల విడుదల కు అవసరమైన నివేదికను తయారు చేయాలని జిల్లా కలెక్టర్‌కి అదేవిధంగా ఉపాధి హామీ పీడీని కలిసి స్వయంగా నియోజకవర్గంలో పెండింగ్ బిల్లులపై కృషి చేస్తానన్నారు. 2014-2019లో జరిగిన ఉపాధి హామీ పథకం పనుల పెండింగ్ బిల్లుల వివరాలు జరిగిన పనులు గురించి కూడా డాక్టర్ లక్ష్మీ అధికారులతో సుదీర్ఘంగా సమీక్షించారు. ఎన్.ఆర్.జి. ఈ. ఎస్ ఏపీడి బసవ సుబ్బారావు, ఎ.పి.ఓలు బి.మురళి, టి.వెంకట్రావు, కళ్యాణి, పంచాయతీ రాజ్ ఏఈలు ఎం.వెంకటేశ్వర్లు, ఏ.హనుమాన్, మాలంపాటి వెంకటేశ్వరరావు, బాబులు, అధికారులు పాల్గొన్నారు.



# పులివెందుల గెలుపు టిడిపికి మలుపు



టంగుటూరు, మేజర్‌న్యూస్: కడప జిల్లాలోని పులివెందుల జడ్పిటిసి ఎన్నికలలో పులివెందుల గెలుపు టిడిపి పార్టీకి మలుపుని మాజీ ఎంపీపీ చదలవాడ చంద్రశేఖర్ పేర్కొన్నారు. మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో గురువారం ట్రంకు రోడ్డులోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద పులివెందుల విజయంపై మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ గత 30 ఏళ్లుగా పులివెందులలో వైయస్ కుటుంబం ఇష్టారాజ్యంగా ఎన్నికల జరగకుండా అప్రజ స్వామిక పద్ధతిలో గెలిచేవారన్నారు. టిడిపి ప్రభుత్వం ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికలు జరిపించి వైకాపాకు డిపాజిట్ రాకుండా ఓడించి, టిడిపి భారీ విజయంతో గెలిచిందన్నారు. కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల వల్ల ఎన్నికలలో ప్రజల ఆదరించి కూటమి ప్రభుత్వాన్ని గెలిపించి, వైకాపాన్ని ఓడించారని తెలిపారు. ఎన్నికలలో ఇచ్చిన హామీలన్నీ ప్రజలకు అమలు చేసిన ఘనత తమదేనన్నారు. సంక్షేమ పథకాలతో పాటు, రాష్ట్ర అభివృద్ధి కొరకు ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి చేస్తున్నట్టు తెలిపారు. నేటి నుండి ఆర్టీసీ బస్సుల్లో స్త్రీలకు ఉచిత ప్రయాణం కల్పించినట్లు తెలిపారు. రాష్ట్ర మంత్రి డాక్టర్ స్వామి, మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్య ఇరువురు సహకారంతో గ్రామంలో మిగిలిపోయిన అభివృద్ధి కార్యక్రమాలను పూర్తి చేస్తామని తెలిపారు. అనంతరం బాణసంచా పేల్చి నాయకులు కార్యకర్తలు స్వీట్లు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో టంగుటూరు పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కామని నాగ శ్రీను, ఎస్సీ నాయకులు ధర్నాసి బ్రహ్మానందం, గ్రామపంచాయతీ పాలకవర్గం సభ్యులు కామని వెంకట్రావు, ఉమామహేశ్వరరావు, జనసేన నాయకులు టంగుటూరి కృష్ణ, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఏ ఎన్నికలైనా కూటమి విజయం తథ్యం



పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: పులివెందల ఒంటిమిట్ట జడ్పిటిసి ఉప ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం అఖండ విజయం సాధించడం అభినందనీయమని మండల తెలుగు మహిళ అధ్యక్షురాలు డాక్టర్ గ్లోరీ యానెట్ సోపాటి అన్నారు. రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు జరిగినా కూటమి ప్రభుత్వమే విజయం సాధిస్తుందని అన్నారు. ప్రజల తీర్పును స్వీకరించలేని నాయకులు ఒక నాయకులేనా అంటూ గత ప్రభుత్వ పెద్దలను ఎద్దేవా చేశారు. ఉప ఎన్నికల్లో విజయం కోసం పనిచేసిన ప్రతి ఒక్క కార్యకర్తకు నాయకులకు అభిమానులకు కృతజ్ఞతలు తెలిపారు. చంద్రబాబు, లోకేష్ ల అభినందనలు తెలియజేశారు. స్థానిక శాసనసభ్యులు నరేంద్ర వర్మ రాజు నియోజకవర్గ అభివృద్ధికి చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి విజయం తథ్యం అని తెలియజేశారు.



## అధికారుల సూచనలు పరిగణలోనికి తీసుకోవాలి

రేపల్లె, మేజర్‌న్యూస్: ప్రస్తుతం మండలంలో వర్షాలు కొనసాగుతున్నందున పంటల స్థితిని క్రమం తప్పకుండా పరిశీలించి నీరు పారుదల అయ్యేలా చూసుకోవాలని నీళ్లు వెళ్లా ల చూసుకోవాలని మండల వ్యవసాయ అధికారి మోహన్ బాబు సూచించారు. గురువారం స్థానిక వ్యవసాయ శాఖ కార్యాలయంలో రేపల్లె మండల వ్యవసాయ అధికారి గ్రామ వ్యవసాయ సహాయకుల సమావేశం లో ఏ ఓ మాట్లాడుతూ మండలంలో యూరియా ఎరువు కొరత లేకుండా చర్యలు తీసుకుంటున్నాము అన్నారు. రైతులు యూరియా 25 కేజీ ల తో పాటు పొటాష్ ను 25 కేజీ లు ఎరువును మొదటి డోస్ గా వేసుకోవాలని సూచించారు.ప్రతి రైతు తమ భూముల ఏ సర్వే నెంబర్లు, ఏ పంట వేశారో ఆ వివరాలతో సమీప గ్రామ వ్యవసాయ సహాయకుని వద్ద ఈ క్రాప్ తప్పనిసరిగా చేయించుకోవాలన్నారు.పంట నమోదు చేసిన రైతులకే ప్రభుత్వం నుండి సంక్షేమ పథకాలు, పంట నష్టపరిహారాలు అందుతాయని ఆయన తెలిపారు



## వేరుశనగ రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

చీరాల రూరల్, మేజర్‌న్యూస్: మండలం పిట్టువారి పాలెం, తోటవారిపాలెం, కావూరివారిపాలెం పంచాయతీల్లో భారీ వర్షాలకు దెబ్బతిన్న వేరుశెనగ పంట పొలాలను వైఎస్ఆర్ రైతు విభాగం అధ్యక్షులు కావూరి రమణారెడ్డి పరిశీలించారు. సందర్భంగా దెబ్బతిన్న పంటల గురించి రైతులను అడిగి తెలుసుకున్నారు. వేరుశనగకు పంట మరో 20 రోజుల్లో దిగుబడికి రాబోతుండగా హఠాత్తుగా కురిసిన వర్షాలకు పూర్తిగా దెబ్బతిన్నని రమణారెడ్డి అన్నారు. ఎకరాకు 50 వేలకు ఖర్చుపెట్టి సాగుచేసిన పంట నేడు వరద పాలవడం బాధాకరమన్నారు. నష్టపోయిన వేరుశనగర రైతులను ప్రభుత్వం ఆదుకోవాలన్నారు.

## రీ వెరిఫికేషన్లో పెన్షన్లు గోల్‌మాల్



తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండలంలో రీ వెరిఫికేషన్ సందర్భంగా మే నెల 26న దర్శిలో నిర్వహించిన క్యాంపు ఫలితాలు గురువారం అందాయి. అందులో పలువురు దివ్యాంగుల దివ్యాంగత్వం పర్సెంటేజ్లు 40 కన్నా తగ్గింపు ఇవ్వటంతో పెన్షన్లు కోల్పోయారని దివ్యాంగుల నాయకులు తెలిపారు. నిజమైన అర్హత ఉండి కూడ నిర్లక్ష్యంగా వెరిఫికేషన్ చేయటం వలననే ఇటువంటి పరిస్థితి వచ్చిందని వివరించారు. నాగంబొట్లపాలెంకు చెందిన చిమటా త్రివేణి మంచంలో నుండి లేవలేని పరిస్థితి, అంజి బాబు పోలియోతో చిన నాటి నుండి ఇబ్బంది పడుతూ పెన్షన్ వస్తున్నది. అదే విధంగా లక్కవరంకు చెందిన సంపత్ వెంకట తేజ నడవలేని పరిస్థితి ఉన్నది. మండలంలో మల్కాపురం, తాళ్లూరు -1, 2, దోనకాయల పాడు, నాగంబొట్ల పాలెం, లక్క వరం, బొద్దికూరపాడు, వెలుగు వారి పాలెం, శివరామపురంలలో 123 మంది పెన్షన్ దారులకు వికలావత్వం నమోదు తగ్గించటం తో సెప్టెంబర్ నెలలో వారికి పెన్షన్ వచ్చే అవకాశం లేదని ఆందోళన చెందుతున్నారు. వారికి తిరిగి వెరిఫికేషన్ చేయించి న్యాయం చెయ్యాలని దివ్యాంగుల నాయకులు కోరుతున్నారు.

## దోమల నివారణకు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి



రేపల్లె, మేజర్‌న్యూస్: దోమల వృద్ధిని అరికట్టటానికి పట్టణ ప్రజలందరూ మీ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మునిసిపల్ కమీషనర్ కె. సాంబశివరావు తెలియచేశారు. గురువారం దోమల నివారణా చర్యలలో భాగంగా పట్టణంలోని చెరువులలో గంబూషియా చేపలను ఆయన వదిలారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ సదరు గంబూషియా చేపలు నీళ్లలో ఉన్న దోమల లార్వాను తినటం వలన దోమల ఉత్పత్తి తగ్గుతుందని, ప్రస్తుతం వర్షాలు కురుస్తున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండి, మీ ఇంటి పరిసరాలలో నీటి నిల్వలు లేకుండా చూడాలని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో శానిటరి ఇన్స్పెక్టర్ ఆకురాతి రామచంద్రరావు, శానిటేషన్ సెక్రటరీలు పాల్గొన్నారు.

## 21వ రోజు కామాక్షి అమ్మ వారి శ్రావణమాస పూజలు





భట్టిప్రోలు,మేజర్ న్యూస్:మండల కేంద్రం భట్టిప్రోలు శ్రావణమాసం 21వ రోజు గురువారం బూర్లె లక్ష్మి భాను ప్రసాద్-నాగజ్యోతి దంపతుల గృహములో శుక్రవారోత్సవ కమిటీ ప్రధాన నిర్వాహకురాలు బూర్లె అరుణకుమారి ఆధ్వర్యంలో కామాక్షి అమ్మవారి అర్చన మరియు పారాయణ,తదుపరి సత్సంగము నిర్వహించారు.ఈ సందర్భంగా అరుణకుమారి మాట్లాడుతూ కామాక్షి అమ్మ వారి అలంకారం చూస్తే తల్లి పిల్లలకు అలంకరణ చేస్తే ఎలా ఉంటుందో అర్చకులు అంత చక్కగా అమ్మని అలంకరిస్తారన్నారు. భక్తితో ధర్మబద్ధంగా ఏ కోరిక కోరుకుంటే ఆ కోరిక తీరుస్తుంది అమ్మఅని తెలిపారు. ఓం శ్రీ కామాక్షి దేవతాయై నమః అని ధర్మబద్ధంగా కోరుకుంటే సంతానం మరియు వివాహం కావలసిన వాళ్లకు పూర్తిగా అనుగ్రహం లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మాటూరు స్వరూప, గృహలక్ష్మి దర్శి శశికళ, కోట యశోద,ఎండూరి సూర్యప్రభ, దర్శి విజయలక్ష్మి,కోట నళిని, బూర్లె లక్ష్మి పద్మావతి,లక్ష్మీ నాగ అనుప్రియ,బూర్లె సుజాత కమిటీ సభ్యులు మరియు భక్తులు పాల్గొన్నారు.



## మహిళా గ్రూపులకు కూరగాయ విత్తనాల పంపిణీ

తర్లుపాడు, మేజర్‌న్యూస్: స్థానిక వెలుగు కార్యాలయంలో మహిళా సంఘాలకు కూరగాయ విత్తనాల ప్యాకెట్లు గురువారం తహసీల్దార్ కె.కిషోర్ కుమార్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ ప్యాకెట్‌లో 11 రకాల కూరగాయ విత్తనాలు ఉన్నాయని, వీటి మార్కెట్ ధర రూ.100లు కంటే ఎక్కువైనా మహిళా గ్రూపులకు కేవలం రూ.65లకే అందజేస్తున్నట్లు ఎపియం రమేష్ తెలిపారు. మహిళలు వీటిని పెరట్లో నాటుకుంటే తాజా కూరగాయలు లభించి ఆరోగ్యకరమైన జీవనానికి దోహదం అవుతుందని ఆయన చెప్పారు. కార్యక్రమంలో సీసీ సూరభయ్య విఆర్వో, సర్వేయర్, విఎఓలు, మహిళా గ్రూపు సభ్యులు పాల్గొన్నారు.

## ఉరి వేసుకొని వ్యక్తి మృతి

కొండేపి, మేజర్‌న్యూస్: మండలంలోని పెద్దకళ్లగుంట గ్రామంలో జగనన్న కాలనీలో నూతనంగా నిర్మించిన ఇంటిలో దాసరి మహేంద్ర తండ్రి చిన్న మాల్యాద్రి(20)లు అను వ్యక్తి చీరతో ఉరి వేసుకొని గురువారం ఉదయం చనిపోగా అతని తండ్రి మాల్యాద్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కొండపి ఎస్సై బి.ప్రేమ్ కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలియజేశారు.

## విద్యాభివృద్ధికి చేయూత అభినందనీయం



సిఎ.స్.పురం, మేజర్‌న్యూస్: పాఠశాల అభివృద్ధి విద్యార్థుల సంక్షేమానికి చేయూత అభినందనీయమని ప్రధానోపాధ్యాయుడు యస్.యం.షరీఫ్ అన్నారు. గురువారం మండలంలోని అంబవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు గ్రామానికి చెందిన పూర్వవిద్యార్థులు కొండూరు మునిరాజు, కొండూరు వెంకటరాజు సుమారు ఇరవై ఐదువేల రూపాయలు ఖర్చుతో పాఠశాలకు ప్రింటర్, 225 మంది విద్యార్థులకు గుర్తింపుకార్డు ట్యాగులు అందజేశారు. ఈ సందర్భంగా ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ పాఠశాలకు విద్యార్థులకు అవసరమైన మౌళికవసతులు కల్పించడం అందులో భాగంగా పాఠశాలకు ప్రింటర్, విద్యార్థులకు ట్యాగులు అందించడం అభినందనీయమని దాతలు మునిరాజు, వెంకటరాజులను అభినందించారు. అదేవిధంగా విద్యార్థులు కష్టపడి చదువుకుని గ్రామానికి పాఠశాలకు మంచిపేరు తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో దాతలు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.



## ఎర్ర వెంకట్రెడ్డిని పరామర్శించిన గాదె

పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: మండల కేంద్ర నివాసి దేగల ఎర్ర వెంకటరెడ్డి ఇటీవల అనారోగ్యంతో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకొని ఇంటి వద్దకు వెళ్లి కుటుంబ సభ్యుల ద్వారా ఆరోగ్య పరిస్థితినీ వైఎస్ఆర్సిపి పర్చూరు నియోజకవర్గ సమన్వయకర్త రాష్ట్ర కార్యదర్శి గాదె మధుసూదన రెడ్డి అడిగి తెలుసుకుని అండగా ఉంటానని భరోసా కల్పించారు. గోవతోటి విజయ్, దేగల రవి రెడ్డి, పులి నాగేశ్వరరావు, కుంచల కిరణ్ కుమార్ రెడ్డి, పులుగు సుబ్బారెడ్డి, దోమ శ్రీనివాస్ రెడ్డి, పరిశ నాగరాజు రెడ్డి, దొంతిబోయిన గోపిరెడ్డి, బాల శివకృష్ణారెడ్డి, పులి దినేష్ రెడ్డి, గాదె యువసేన పాల్గొన్నారు.

సూర్య www.suryaa.com



## అనుమతి లేకుండా పొగాకు సాగు చేయరాదు



అద్దంకి, మేజర్‌న్యూస్: అనుమతి లేకుండా పొగాకు సాగు చేయవద్దని మండల వ్యవసాయాధికారి కొర్రపాటి వెంకటకృష్ణ తెలిపారు. మండలం లో కొన్ని కంపెనీ లు రైతుల వద్దకు వెళ్ళి పొగాకు సాగు చేయమని బాండ్ లు ఇస్తున్నట్లు తెలిసిందని, నల్ల బర్లీ మరియు తెల్ల బర్లీ పొగాకు సాగు బాపట్ల జిల్లా లో నిషేధించడం జరిగిందన్నారు. జిల్లా కలెక్టర్ ఉత్తర్వుల మేరకు ఎవరూ పొగాకు సాగు చేయవద్దని,నారు మడులు కూడా పెట్టకూడదన్నారు. కలెక్టర్ ఉత్తర్వుల అతిక్రమించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. గత సంవత్సరం సాగు చేసిన పొగాకు నిల్వలు కంపెనీ లు కొనకుండా మళ్ళీ రైతులతో పొగాకు సాగు చేయాలని ప్రోత్సహించడం క్షమించరాని నేరమని, రైతు సోదరులు కూడా కంపెనీ వారి మాటలు వినవద్దని, జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం పొగాకు సాగు చేయవద్దని సూచించారు.



## బార్ లైసెన్స్ దారులకు సూచనలు

బాపట్ల మేజర్, మేజర్‌న్యూస్: జిల్లా పరిధిలో ఉన్న బార్ లైసెన్సీ దారులతో బాపట్ల డిస్ట్రిక్ట్ ప్రోహిబిషన్ మరియు ఎక్సైజ్ అధికారి బి.వెంకటేశ్వర్లు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2025-28 సంవత్సరాలకు నూతన బార్ పాలసీను తీసుకురావడం జరిగిందన్నారు. బాపట్ల జిల్లాలో మొత్తం 17 బార్లు ఉన్నాయని వీటికి సంవత్సరానికి రూ.55 లక్షలు లైసెన్స్ ఫీజు నిర్ణయించడం జరిగిందన్నారు. సదరు లైసెన్స్ ఫీజు సంవత్సరంలో 06 విడతలుగా చెల్లించుటకు ప్రభుత్వం వెసులుబాటు కలిగించినదని ఆయన వెల్లడించారు. అదేవిధంగా బార్ పనిచేయు వేళలను ఉదయం 10 గంటల నుంచి రాత్రి 12 గంటల వరకు మార్పులు చేయడం జరిగిందని చెప్పారు. ప్రతి ఒక్కరు సదరు అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని డ్రాలో పాల్గొనాలన్నారు. సీఐ నాగేశ్వరావు, సిబ్బంది పాల్గొన్నారు.



## 45 మంది దివ్యాంగ పింఛన్లకు అనర్హులు, నోటీసులు జారీ

అద్దంకి, మేజర్‌న్యూస్: మండలంలోని 45 మంది దివ్యాంగ పింఛన్ దారులను అనర్హులుగా గుర్తించడం జరిగిందని, వారికి సచివాలయ సిబ్బంది ద్వారా నోటీసులు జారీచేయనున్నట్లు ఎంపీడీవో బీ సింగయ్య తెలిపారు. ప్రభుత్వం వికలాంగుల శాతం వైద్యబృందం పునఃవిచారణ చేసిన నేపద్యంలో కొంతమంది అనర్హులను గుర్తించింది. ఇంటికే పరిమితమై 15వేలు పింఛన్ పొందుతున్న వారిలో ఒకరిని తొలగించినట్లు చెప్పారు. నలుగురిని దివ్యాంగులకు ఇచ్చే రూ.6వేల పింఛన్ గా మార్పు చేసినట్లు వివరించారు. అయితే అనర్హత పొందిన వారిలో ఎవరైనా అర్హులు ఉంటే ఎంపీడీవో కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు.

## జిల్లాలోని బిటెక్ అడ్మిషన్లలో అగ్రస్థానంగా నిలిచిన పేస్ కళాశాల

టంగుటూరు, మేజర్‌న్యూస్: గురువారం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విడుదల చేసిన ఈ ఏపీ సెట్ కన్వీనర్ కోట సీట్లు కేటాయింపులో మరోసారి పేస్ ఇంజనీరింగ్ కళాశాల అడ్మిషన్స్‌లో జిల్లాలోనే అగ్రస్థానంగా నిలిచి ప్రభంజనం సృష్టించింది. ఈ సందర్భంగా కళాశాల సెక్రెటరీ అండ్ కరెస్పాండెంట్ డాక్టర్ మద్దిశెట్టి శ్రీధర్ మాట్లాడుతూ ఈ 2025 సంవత్సరంలో ఈ ఏపీ సెట్‌లో పేస్ కాలేజ్‌ని ఆప్షన్‌గా ఎంచుకున్న ప్రతి విద్యార్థికి విద్యార్థినికి, వారి తల్లిదండ్రులకి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులు మా కళాశాల మీద పెట్టుకున్న నమ్మకాన్ని ఎప్పటిలాగే నిలబెట్టుకుంటామని అలాగే విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు, నైపుణ్య శిక్షణ తరగతులు మొదటి సంవత్సరం నుంచి ప్రారంభించి అత్యధిక ప్యాకేజీ తో ఉద్యోగాలని కల్పిస్తామని కళాశాల సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ మద్దిశెట్టి శ్రీధర్ తెలియజేశారు.

## రైతన్నకు అండగా కూటమి ప్రభుత్వం





పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: అన్నదాతకు కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తుందని యర్రగొండపాలెం టీడీపీ ఇంచార్జీ గూడూరి ఎరీక్షన్ తెలిపారు. గురువారం నియోజకవర్గ కేంద్రంలోని అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ యోజన పథకంపై వ్యవసాయ రైతులతో ట్రాక్టర్లు నడుపుతూ విజయోత్సవ ర్యాలీ నిర్వహించి రైతు సంబర సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నదాతకు గత వైసీపీ ప్రభుత్వం పెట్టుబడి సాయం కింద తక్కువగా కొంత మందికి మాత్రమే ఇచ్చారని,అయితే కూటమి ప్రభుత్వం అందరికి ఇచ్చిందని పేర్కొన్నారు. సూపర్ సిక్స్‌లో భాగంగా ప్రతి రైతుకు రాష్ట్ర ప్రభుత్వం రూ.5000, కేంద్ర ప్రభుత్వం ద్వారా రూ.2000 ఇచ్చిన్నట్లు తెలిపారు. ప్రతి ఏటా రైతుల ఖాతాల్లో రూ.20వేలు జమ అవుతుం దన్నారు. యర్రగొండపాలెం, పుల్లలచెరువు, త్రిపురాంతకం, దోర్నాల, పెద్దారవీడు మండలాల్లో కొన్ని కోట్లు రైతుల ఖాతాల్లో జమ అయిందన్నారు. ఇంట్లో ఎంత మంది పిల్లలు ఉంటే వారందరికీ ఒక్కొక్కరికి రూ.13వేలు అందిచర న్నారు. అలాగే ఈనెల 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తున్నారన్నారు. జగన్ మోహన్ రెడ్డి సొంత నియోజక వర్గంలో జడ్పీటీసీ ఉప ఎన్నికల్లో టీడీపీ విజయం సాధించడం అది చంద్రబాబు కూటమి ప్రభుత్వం అందిస్తున్న సుపరిపాలనతో వచ్చిన విజయం అన్నారు. జగన్ మోహన్ రెడ్డి సొంత నియోజక వర్గంలో తన జడ్పీటీసీని గెలిపించుకోలేక పోయాడు అంటే గతంలో ఎంత అరాచకం సృష్టించి ఉంటాడో అందుకు ప్రజలు బుద్ధి చెప్పారని ఎరిక్షన్ బాబు అన్నారు. రానున్న రోజుల్లో కూడా కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇంకా మంచి అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ ఛైర్మెన్ చేకూరి సుబ్బారావు, శనగ నారాయణ రెడ్డి, ఐదు మండలాల నాయకులు, కార్యకర్తలు, రైతులు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.





## టార్ పెట్‌ను తగులబెట్టిన గుర్తుతెలియని దుండగులు

త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: మండలం లోని దూపాడు మసీదుల బుధవారం రాత్రి గుత్తి లేని వ్యక్తులు మసీదు తాళాలు పగలగొట్టి లోపల ఉన్న టార్పెట్ పట్టను కుప్పచేసి నిప్పం టించారు దీంతో లోపల అంతా పొగ కమ్ముకొని పట్టనంత కాలిపోయింది. ఈ ఈ విషయం జరిగిన వెంటనే గురువారం ఉదయం త్రిపు రాంతకం పోలీస్ స్టేషన్లో దూపాడు ముస్లింలు ఫిర్యాదు చేశారు విషయం తెలిసిన వెంటనే త్రిపురాంతకం పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ జి అస్సాన్ ఎస్సై శివ బసవ రాజ్ తన సిబ్బందితో హొటాహుటిని వెళ్లి మసీదు లో పర్యవేక్షించారు అనంతరం స్థానిక ముస్లింలు డాగ్స్ స్క్వాడ్ క్లూస్ టీమ్ లను పిలిపించమని కోరగా ఒంగోలు నుండి డాగ్ స్క్వాడ్ క్లూస్ టీమ్లను పిలిపించారు విషయం తెలిసిన వెంటనే దర్శి పోలీస్ సబ్ డివిజనల్ అధికారి లక్ష్మీనారా యణ కూడా వచ్చి మసీదు లో పట్టకు అగ్గిపెట్టిన పట్టనుతగులు పెట్టిన వైనాన్ని పరిశీలించారు డాగ్ స్క్వాడ్ క్లూస్ టీం బృందం కూడా పర్యవేక్షణ అక్కడ జరిగిన తీరును పరిశీలిం చారు అనంతరం దూపాడు ముస్లింలు ఈ దురా గతానికి పాల్పడిన గుర్తుతెలియని వ్యక్తులను త్వరలో పట్టుకుని వారిని చట్టపరంగా కఠినంగా శిక్షించాలని ఇదే విధంగా ఏ ప్రార్థన మందిరం అయినా దేవాలయమైన మసీదైనా ఇలాంటి సంఘటన జరగకుండా చూడాలని డిఎస్పి లక్ష్మీనారాయణకు డి.ఎస్.పి లక్ష్మీనారా యణ ఆదేశాల మేరకుఆదేశాల మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు త్వరలో దుం డగులను పట్టుకొని కఠినంగా చట్ట పరంగా శిక్షించేందుకు చర్యలు చేపడతామని వారు అన్నారు ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శివ బసవరాజ్ తెలిపారు.

## విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ ఛైర్మన్‌ను కలిసిన నేతలు



అద్దంకి, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ డెవలప్మెంట్ వెల్ఫేర్ కార్పొరేషన్ ఛైర్మన్ గా కమ్మరి పార్వతమును రాష్ట్ర ప్రభుత్వం నియమించిన సందర్భంగా కర్నూల్ లోని వారి స్వగృహంలో ప్రకాశం జిల్లా విశ్వబ్రా హ్మణ సంఘం నేతలు మర్యాదపూర్వకంగా కలి శారు. బొకే అందించి శాలువతో ఘనంగా సత్క రించారు. తదుపరి ప్రకాశం జిల్లా విశ్వబ్రా హ్మణ సంఘం అధ్యక్షులు చెన్నుపల్లి శ్రీనివా సాచారి మాట్లాడుతూ విశ్వబ్రాహ్మణ అభివృద్ధి సంక్షేమం కోసం యువ గలము యాత్రలో లోకేష్ విశ్వబ్రాహ్మణులకు ఇచ్చిన హామీలను 50. సంవత్సరముల నిండిన విశ్వబ్రాహ్మణ చేతివృత్తుల వారికి పెన్షన్, కార్పొరేషన్ ద్వారా హామీలేని రుణాలు అందించి అట్టడుగు ఉన్న విశ్వబ్రాహ్మణ సంక్షేమానికి పాటుపడాలనీ, ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని అన్ని మండలాల్లో వెనుకబడి ఉన్న విశ్వబ్రాహ్మణ అభివృద్ధికి. ప్రత్యేక రుణాలు మంజూరు చేయాలని కోరడమైనది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పాణ్యం ఎమ్మెల్యే సుచరిత రెడ్డి కీ. అభినందనలు తెలిపారు. వీరి వెంట ప్రకాశం జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం ప్రధాన కార్యదర్శి కుందుర్తి సీతారామాంజనేయులు, ఉద్యోగ సంఘ నాయకులు చోడా వెంకటసుబ్బారావు, పల్నాడు జిల్లా సంఘ ప్రధాన కార్యదర్శి దివికొండ వెంకటాచారి, టింబర్ వ్యాపారవేత్త బోగోలు శ్రీనివాసచారి, కర్నూలు జిల్లా నాయ కులు సహదేవా చారి, తదితరులు ఉన్నారు.



## పులివెందుల, ఒంటిమిట్టలో ఎన్డీఏ సునామీ

పామూరు, మేజర్‌న్యూస్: పులివెందుల, ఒంటిమిట్ట జెడ్పీటీసీ ఉపఎన్నికల్లో ఎన్డీఏ కూటమి అభ్యర్థులు ఘన విజయం సాధించడంతో పామూరులో హర్షోత్సాహాలు అలుముకున్నాయి.పట్టణంలోని మమ్మీడాడీ సెంటర్ వద్ద పార్టీ శ్రేణులు స్వీట్లు పంచి, బాణాసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు. విజయ ఘోషలతో పట్టణం మార్మోగింది. కార్యకర్తలు, అభిమానులు ఎన్డీఏ జయహో నినాదాలు చేస్తూ ఉత్సాహపూరితంగా పాల్గొన్నారు. ఈ వేడుకల్లో మం డల టిడిపి మండల అధ్యక్షుడు పువ్వాడి వెంకటేశ్వర్లు, బీజేపీ రాష్ట్ర నాయకులు కొండిశెట్టి రమణయ్య, జనసేన జిల్లా కార్యదర్శి వై. రహిముల్లా, టిడిపి నేతలు అడుసుమల్లి ప్రభాకర్ చౌదరి, గుంటుపల్లి శ్రీనివాసులు, ఉప్పలపాటి హరిబాబు, సయ్యద్ అమీర్ బాబు, నొస్సం నాగేంద్ర చారి, యిర్రి కోటిరెడ్డి, షేక్ గౌస్ బాషా, పందిటి హరీష్, దయిండే శివశంకర్, పందిటి హరీష్, ఆకుపాటి వెంకటేష్, మద్దిశెట్టి రమాదేవి, ఆవుల రమణమ్మ పాల్గొన్నారు.



## చింతగుంపల సొసైటీ ఛైర్‌పర్సన్‌గా బత్తుల శ్రీనివాసరావు బాధ్యతలు

చిన్నగంజాం, మేజర్‌న్యూస్: మండలంలోని చింత గుంపల ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం త్రిసభ్య కమిటీ నూతన ఛైర్‌పర్సన్‌గా బత్తుల శ్రీనివాసరావుతోపాటు సభ్యులగా సందు శ్రీనివాసరావు,యాదాల నాగేశ్వరరావు గురువారం బాధ్యతలు స్వీకరించారు. వారిచేత సీఈవో గంట చంద్రశేఖరావు బాధ్యతలు తీసుకుంటున్నట్టు సంత కాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా బత్తుల శ్రీనివాసరా వుకు పలువురు నాయకులు,గ్రామస్తులు పూలమాలలు వేసి, శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. నూతన ఛైర్పర్సన్ శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈ అవకాశం కల్పిం చిన స్థానిక ఎమ్మెల్యే ఏలూరు సాంబశివరావుకి ధన్యవా దాలు తెలిపారు. ఈ సందర్భంగా పరిశ్రమికవేత్త విక్రమ నారా యణ, కోండ్రగుంట శ్రీహరి, నక్కల వీర రాఘవ, పల్లప్రోలు లక్ష్మీ నారాయణ తదితరులు కార్యక్రమనికి హాజరై రైతులకు మెరుగైన సేవలు అందించాలంటూ అంకాక్షించారు.

# జీసస్ లవ్స్ మినిస్ట్రీస్ ఉచిత విద్యా శిక్షణ కేంద్రం ప్రారంభం





- నిరుపేదల కుటుంబాలలో వెలుగులు నిండాలి
- సబ్ కలెక్టర్ సహదిత్ వెంకట త్రివినాగ్
- ఎస్.బి.ఐ మేనేజర్ అశ్విని రూ.10వేలు విరాళం

మార్కాపురం, మేజర్‌న్యూస్: విద్యతో విజ్ఞానం కలుగుతుందని తద్వారా తమ జీవితాలను ఉన్నతంగా తీర్చిదిద్దుకోవచ్చని అందుకు జీసస్ లవ్స్ మినిస్ట్రీస్ ఏర్పాటుచేసిన ఈ సాయంకాలం బడి అందుకు వేదిక కావాలని మార్కాపురం సబ్ కలెక్టర్ సహదిత్ వెంకట్ త్రివినాగ్ ఆకాంక్షించారు. మండలంలోని బోడపాడు గ్రామంలో గల చెంచు యానాది కాలనీలో జీసస్ లవ్స్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో సాయంకాల బడిని బుధవారం రాత్రి మార్కాపురం సబ్ కలెక్టర్ సహదిత్ వెంకట్ త్రివినాగ్, ఎస్.బి.ఐ. మేనేజర్ అశ్విని పాల్గొని ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ వెంకట్ త్రివినాగ్ మాట్లాడుతూ చెంచు యానాది కుటుంబాలలో విజ్ఞానపుసిరులు నింపి తద్వారా అభివృద్ధికి కారణం కాబోతున్న జీసస్ లవ్స్ మినిస్ట్రీస్ ఆశయం గొప్పదని కొనియాడారు. అందులో భాగంగా తన వంతుగా ఈ సాయంకాలపు బడిలోని విద్యార్థులకు విద్య బోధనకు సంబంధించిన అన్ని సదుపాయాలతో పాటు పిల్లలకు చెప్పులను కూడా అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య అతిథి ఎస్.బి.ఐ మేనేజర్ అశ్విని మాట్లాడుతూ పిల్లలు చదువులకు దూరం కాకూడదని ఉచితంగా చదువుతోపాటు భోజనం సదుపాయం ఏర్పాటు చేస్తున్న జీసస్ లవ్స్ మినిస్ట్రీస్ ఆశయంలో నేను భాగస్వామినై అందుకు ఈ కార్యక్రమంకు నా వంతుగా పదివేల రూపాయలు విరాళం అందిస్తున్నానని తెలిపారు. జీసస్ లవ్స్ మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు డైరెక్టర్ గుర్రం శేఖర్ మాట్లాడుతూ అభివృద్ధికి నోచుకొని చెంచు యానాది కుటుంబాలలోని పిల్లలు ఎక్కువగా చదువులకు దూరం అవడం వల్ల వారు అభివృద్ధి చెందలేక పోతున్నారని అందుకు జీసస్ లవ్స్ మినిస్ట్రీస్ చెంచు యానాది పిల్లలను చదువులకు ఆసక్తి కల్పిస్తూ సాయంకాలం పోషక విలువలతో కూడిన భోజనంతోపాటు అర్హత కలిగిన ఇద్దరు ఉపాధ్యాయులతో ఒక ఆతాను ఏర్పాటు చేసి సంవత్సరం పాటు విద్యను ఉచితంగా అందించాలని ఈ బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. తర్లుపాడు ప్రభుత్వ ఆసుపత్రి స్టాఫ్ నర్స్ ఝాన్సీరాణి మాట్లాడుతూ పరిసరాలు, వ్యక్తిగత శుభ్రత, ఆరోగ్య సూత్రాల గురించి వివరించడం జరిగింది. అనంతరం పిల్లలందరికీ సబ్ కలెక్టర్ సహదిత్ వెంకట్ త్రివినాగ్, ఎస్.బి.ఐ. మేనేజర్ అశ్విని, జీసస్ లవ్స్ మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు డైరెక్టర్ బిషప్ రెవరెండ్ గుర్రం శేఖర్'లు బట్టలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జీసస్ లవ్స్ మినిస్ట్రీస్ ట్రెజరర్ సునీత రూత్ బెన్ని, జేఎల్ఎం కో-ఆర్డినేటర్ ఎమ్.ఎస్. విజయ్ కుమార్, సూపర్ వైజర్స్ ఏసన్న, ఓబులేసు, ఇమ్మానుయేలు, వెంకటస్వామి, ఆదాము, చెన్నయ్య, మత్తయ్య, యేసయ్య, ఆనంద్, మహేష్, సుధాకర్, స్టాఫ్ దివ్య జ్యోతి, దివ్యరాణి పాల్గొన్నారు.




## వ్యవసాయ పద్ధతులపై అవగాహన

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: పంటలకు సంభందించి పాటించవలసిన యాజమాన్య పద్ధతులపై జిల్లా వ్యవసాయ వనరుల కేంద్రం అధ్వర్యంలో గురువారం మండలంలోని నల్లమడుగుల గ్రామంలో రైతులకు అవగాహన శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి జి.మధుబాబు ప్రస్తుతం కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు అందిస్తున్న వ్యవసాయ సంక్షేమ పథకాలు అన్నదాత సుఖీభవ, పియం కిసాన్ గురించి అదేవిధంగా వ్యవసాయ యాంత్రీకరణ, విత్తనాలు భూసార పరీక్షలు గురించి వివరించారు. అదేవిధంగా భూసార పరీక్షల ఫలితాలు ఆధారంగా ఎరువుల ఉపయోగం, వివిధ పంటలకు సంభందించి తెగుళ్ల నివారణ అధిక దిగుబడి సాధించడానికి తీసుకోవలసిన యాజమాన్య పద్ధతులపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు జి.మధుబాబు, ఎంపిఇఓ పావలి శ్రీనివాసులు, రైతులు పాల్గొన్నారు.

## యూరియా వినియోగం నిషేధం: సుబ్రహ్మణ్యేశ్వరరావు



సూర్యా ప్రతినిధి బాపట్ల: వ్యవసాయేతర ఉత్పత్తుల వినియోగంలో యూరియా వాడకం నిషేధమని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఎం సుబ్రహ్మణ్యేశ్వర రావు అన్నారు. జిల్లా వ్యవసాయ శాఖ అధికారి కార్యాలయంలో గురువారం ఇంచార్జ్ సంయుక్త కలెక్టర్ కలెక్టర్ అధ్యక్షతన యూరియా డ్రైవర్షన్‌పై అవగాహన సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఎం సుబ్రహ్మణ్యేశ్వర రావు మాట్లాడుతూ వ్యవసాయానికి ఉపయోగించే యూరియాని వ్యవసాయేతర తయారీకి వాడుతున్నారని ముఖ్యంగా కోళ్ల ఫారం, మత్స్య పారం, పశువుల గడ్డి, రంగుల తయారీ, నాటు సారా తయారీ వంటి పలు రకాల ఉత్పత్తుల వినియోగంలో యూరియా వాడుతున్నారని అది సరైన పద్ధతి కాదని వాటిపై నిఘా ఉంచ వలసిన అవశ్యకత ఎంతైనా ఉందని వివరించారు. జిల్లా ఇన్చార్జి సంయుక్త కలెక్టర్ గంగాధర్ గౌడ్ మాట్లాడుతూ వివిధ శాఖల సమన్వయంతో మండల కమిటీలను ఏర్పాటు చేసి వ్యవసా యేతర రంగంలో ఎక్కడైతే యూరియా వాడుతున్నారో నిఘా ఉంచి తగు నివేది కలను సమర్పించాలని సూచించారు. జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారి బి వెంకటేశ్వర్లు, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి, జిల్లా పశు సం వర్ధక శాఖాధికారి వేణుగోపాల్ రావు, జనరల్ మేనేజర్, జిల్లా పరిశ్రమల అధికారి రామకృష్ణ, జిల్లా మత్స్య శాఖాధికారి శ్రీనివాస్ నాయక్, జిల్లా రవాణా శాఖాధికారి పరంధామ రెడ్డి, జిల్లా కాలుష్య నివారణ అధికారి తదితరులు పాల్గొన్నారు.

# పంద్రాగస్టు కవాతు సాధన ప్రక్రియను పరిశీలించిన ఎస్పీ తుషార్ డూడి



సూర్య పతినిధి బాపట్ల: పోలీస్ కవాతు రిహార్సల్‌ను సుందరంగా నిర్వహించారని, స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో కవాతును మరింత సుందరంగా నిర్వహించాలని జిల్లా ఎస్పీ తుషార్ దూడి కవాతు బృందానికి తెలిపారు. గురువారం బాపట్ల మహిళా ఇంజినీరింగ్ కళాశాల ఆడిటోరియం వద్ద జరిగిన పంద్రాగస్టు కవాతు సాధన ప్రక్రియను జిల్లా ఎస్పీ పరిశీలించారు. కవాతు నిర్వహణ, ఆడిటోరియంలో లోపల, వెలుపల తీసుకోవలసిన భద్రతాపరమైన చర్యలు, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ముందస్తుగా తీసుకోవలసిన చర్యల గురించి పలు ఆదేశాలు జారీ చేశారు.ఏఆర్ డీఎస్పీ పి.విజయసారధి పెరేడ్ కమాండర్‌గా వ్యవహరించి పోలీస్ కవాతు సాధనను నిర్వహించారు. ముందుగా సిబ్బంది నుండి ఎస్పీ గారు గౌరవ వందనం స్వీకరించి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం పరేడ్ పరిశీలన వాహనంలో వెళ్లి సాయుధ పోలీసు బలగాల పరేడ్‌ను పరిశీలించారు. పెరేడ్ నిర్వహించే పోలీస్ సిబ్బంది, అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ భారీ వర్షాల దృష్ట్యా ఎటువంటి ఆటంకాలు కలగకుండా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు బాపట్ల మహిళా ఇంజినీరింగ్ కళాశాల ఆడిటోరియంను వేదికగా ఖరారు చేసినట్లు తెలిపారు. పోలీస్ కవాతు సాధన సుందరంగా నిర్వహించారని కొనియాడారు. కవాతు నిర్వహించే పోలీస్ అధికారులు, సిబ్బంది ప్రతి ఒక్కరూ వ్యక్తిగత క్రమశిక్షణ పాటిస్తూ, ఐక్యతతో మరింత సుందరంగా పంద్రాగస్టు కవాతును నిర్వహించాలని సూచించారు. స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొనడానికి విచ్చేసే అతిథులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు, విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం కలిగి తగిన చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. శకటాలు వరుస క్రమంలో వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చూడాలని, ఆడిటోరియం లోపల, వెలుపల ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. ఏఆర్ డీఎస్పీ పి.విజయసారధి, ఎస్.బి ఇన్స్పెక్టర్ జి.నారాయణ, బాపట్ల పట్టణ ఇన్స్పెక్టర్ ఆర్.రాంబాబు, ఆర్.ఐ లు షేక్.మౌలుద్దీన్, టి.శ్రీకాంత్, కవాతు సిబ్బంది పాల్గొన్నారు.



## వివాహ వేడుకలో సొసైటీ చైర్మన్, నాయకులు

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని ఉప్పలపాడు గ్రామానికి చెందిన ప్రముఖులు చెరుకుపల్లె వెంకటేశ్వరరెడ్డి కుమార్తె అఖిలరెడ్డి వివాహ వేడుకలో సొసైటీచైర్మన్ సిహెచ్.వెంకటరెడ్డి, టిడిపి నేత బోయళ్ల నారాయణరెడ్డి, పలువురు పాల్గొని పెండ్లికుమార్తె అఖిలరె డ్డిని ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చెరుకుపల్లె వెంకటరెడ్డి, బోయళ్ల నారాయ ణరెడ్డి, జి.చంద్రశేఖరరెడ్డి, యస్.పి.నాయుడు, సయ్యద్ రహిమాన్, బిటిరెడ్డి, యస్.రమేష్ పలువురు పాల్గొన్నారు.

## 79 అడుగుల జాతీయ జెండాతో చీరాలలో భారీ తిరంగ ర్యాలీ



చీరాల, మేజర్‌న్యూస్: చీరాలలో 79 అడుగుల జాతీయ జెండాతో భారీ తిరంగా ర్యాలీ నిర్వహించారు. చీరాల మున్సిపల్ కార్యాలయం నుంచి గడియార స్తంభం వరకు జైహింద్ నినాదాలతో హెూరెత్తించారు. చీరాల పురపాలక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీని టీడీపీ అధికార ప్రతినిధి మహేంద్రనాథ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ స్ఫూర్తి ప్రతి ఒక్కరు ముందుకు నడవాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యంగా యువత స్వతంత్ర సమరయోధుల పోరాటాలను స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. చీరాలలో ఇటువంటి ర్యాలీ చేపట్టడం చాలా సంతోషంగా ఉందన్నారు. త్వరలోనే చీరాల గడియార స్తంభం నిర్మాణాన్ని చేపట్టి ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటామని స్పష్టం చేశారు. చీరాల అభివృద్ధికి ఎమ్మెల్యే మాలకొండయ్య ఆధ్వర్యంలో అందరం పనిచేయాల్సిన అవసరం కచ్చితంగా ఉందని గుర్తు చేశారు. కార్యక్రమంలో ఆర్డీవో చంద్రశేఖర్ నాయుడు, కమిషనర్ అబ్దుల్ రషీద్, ఏఎంసీ చైర్మన్ జనార్ధన్, మున్సిపల్ చైర్మన్ మించాల సాంబశివరావు, మెప్మా సిటీ మేనేజర్ కొండయ్య, ఏఎంసి డైరెక్టర్లు , కూటమి నాయకులు, వివిధ శాఖల అధికారులు, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.




## కన్నుల పండువగా లక్ష్మీనరసింహస్వామి విమాన శిఖర కలశ ప్రతిష్ఠ



అద్దంకి, మేజర్‌న్యూస్: శింగరకొండ లక్ష్మీనరసింహస్వామి ఆలయ విమానశిఖర కలశప్రతిష్ట మహెూత్సవం గురువారం కన్నుల పండువగా జరిగింది. మూడు రోజుల క్రితం ప్రారంభమైన ఈ ప్రక్రియ కలశ ప్రతిష్టతో ముగిసింది. ఉత్తర అద్దంకికి చెందిన దాతలు కోనేటి అనిల్, శేఖర్ దంపతులు, కుటుంబీకులు ఆలయ ప్రాంగణం వద్ద నిర్వహించిన యాగంలో పాల్గొన్నారు. రెండు రోజులుగా కంకణధారులైన దాతలు దంపతులు నిబద్ధతతో వ్యవహరించి ప్రతిష్టలో పాల్గొన్నారు. భాగవతుల నరసింహాచార్యులు, కొండమాచార్యులు తదితరులు వేదమంత్రోచ్చారణల నడుమ విమానశిఖర కలశ ప్రతిష్ఠ జరిగింది. పాలకమండలి చైర్మన్ గుంజి శ్రీనివాసరావు, కార్యనిర్వహణాధికారి మద్దినేని శ్రీనివాస్ తోపాటు పాలక మండలి సభ్యులు, దాతల స్నేహితులు, కుటుంబసభ్యులు పెద్దఎత్తున హాజరయ్యారు. అనంతరం భారీ అన్నసంతర్పణ జరిగింది.

# అంగరంగ వైభవంగా గునుపూడి త్రినయని వివాహ వేడుకలు





పొదిలి, మేజర్‌న్యూస్: టిడిపి రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్ సోదరుడు గునుపూడి మధుసూదన్ రావు, వెంకట పద్మావతి దంపతుల కుమార్తె త్రినయని, వెంకట సాయి శ్రీ చంద్ ల వివాహ మహోత్సవ వేడుకలు వాసవి కళ్యాణ మండపంలో అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ వివాహ మహోత్సవ వేడుకల్లో మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి, బిజెపి జిల్లా అధికార ప్రతినిధి బెల్లంకొండ విజయలక్ష్మి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్, గునుపూడి మాధవి దంపతులు, గునుపూడి చెంచు సుబ్బారావు రాష్ట్ర టిఎన్ఎస్ఎఫ్ కార్యదర్శి వరికుంట్ల అనిల్, మహిళా నాయకులు షేక్ షహనాజ్ బేగం, షేక్ మెహరన్నిస బేగం, స్వామి రాజా, సోమిశెట్టి శ్రీదేవి, పశువైద్యాధికారి మంచి కల మని శేఖర్, మాజీ ఉపసర్పంచ్ షేక్ జిలాని భాష, ముల్లా జిందా బాషా, షేక్ సంధాని పాత్రికేయులు ముల్లా బడే, రాధాకృష్ణ, కోవూరి శ్రీనివాసులు, ఎర్మారెడ్డి రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొని నూతన వధూవరులు త్రినయని, వెంకట సాయి శ్రీ చంద్ లను అక్షింతలు వేసి ఆశీర్వదించారు.

# ఆస్టర్ రమేష్ హాస్పటిల్‌లో 'జీరో కాంట్రాస్ట్ కరోనరీ ఎంజియో ప్లాస్టి'




**జిల్లాలోనే తొలిసారి ఆధునాతమైన చికిత్స**

**- మీడియాతో హాస్పటిల్ వైద్య బృందం వెల్లడి**

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ప్రకాశం జిల్లాలోనే తొలిసారి ఒంగోలు ఆస్టర్ రమేష్ హాస్పటిల్‌లో 'జీరో కాంట్రాస్ట్ కరోనరీ ఎంజియాఓ ప్లాస్టి' ఆధునాత చికిత్సను అందించినట్లు హాస్పటిల్ వైద్య బృందం ప్రకటించింది. గురువారం హాస్పటిల్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వైద్యులు పూర్తి వివరాలను తెలియజేశారు. గుండెకు సంబంధించి రక్తనాళాలలో ఎంజియో ప్లాస్టీ చేసే క్రమంలో సాధారణంగా 100 ఎంఎల్ నుంచి 120 ఎంఎల్ వరకు కాంట్రాస్ట్ ఇవ్వడం జరుగుతుంది. ఈ కాంట్రాస్ట్ కొంత సమయం తర్వాత కిడ్నీలు ద్వారా మూత్రం ద్వారా బయటకు వచ్చేస్తుంది. కిడ్నీ ఫెయిల్యూర్ రోగులకి ఎంజియో ప్లాస్టి చేసే సమయంలో కిడ్నీపై కొంత దుష్ప్రభావం పడి డయాలిసిస్ అవసరం కలిగే అవకాశాలు చాల ఎక్కువ. ఇటువంటి పేషెంట్‌లకు జీరో కాంట్రాస్ట్ కరోనరీ ఎంజియోప్లాస్టి నూతన ప్రక్రియ వలన కిడ్నీలపై ఎటువంటి దుష్ప్రభావం ఉండదు. ఈ సందర్భంగా గుండె వైద్య నిపుణులు డాక్టర్ శివకృష్ణ, డాక్టర్ శబరిగిరీష్ మాట్లాడుతూ 1ఆగస్టు 2025న 67 సంవత్సరాల వృద్ధురాలు గుండెనొప్పి, హార్ట్ ఫెయిల్యూర్‌తో హాస్పిటల్‌లోకి వచ్చారు. ఈమె బిపి, షుగర్, కిడ్నీ ఫెయిల్యూర్‌తో బాధపడుతూ వున్నారు. చికిత్సలో భాగంగా యాంజియోగ్రామం చేసి రెండు గుండె రక్తనాళాల్లో ప్రాణాంతకమైన బ్లాక్స్ గుర్తించడం జరిగింది. ఈమెకి కిడ్నీ ఫెయిల్యూర్ దృష్ట్యా కాంట్రాస్ట్ ఇవ్వకుండా ఆధునికమైన ఇంట్రా వాస్క్యులర్ అల్ట్రా సౌండ్ గైడెడ్ ఎంజియో ప్లాస్టి ద్వారా రెండు రక్తనాళాలలో విజయవంతంగా రెండు కార్డియాక్ స్టెంట్స్ అమర్చామని తెలియజేశారు. ఈ విధమైన జీరో కాంట్రాస్ట్ ఇమేజ్ గైడెడ్ కరోనరీ ఎంజియో ప్లాస్టి ఇప్పటివరకు భారతదేశంలో అతి కొన్ని కార్డియాక సెంటర్స్ నందు మాత్రమే నిర్వహిస్తున్నారని ఇటువంటి అడ్వాన్స్ డ్ ఎంజియో ప్లాస్టి నిర్వహించడానికి హాస్పిటల్ నందు అడ్వాన్స్ డ్ టెక్నాలజీ నైపుణ్యత కలిగిన టీమ్ ఆఫ్ స్పెషలిస్ట్ డాక్టర్స్ ఆవశ్యకత ఉంటుందని తెలియజేశారు. పేషంట్ పూర్తిగా కోలుకున్న సందర్భంగా డిశ్చార్జ్ చేయడం జరిగిందని తెలియజేశారు. హాస్పిటల్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎం. వంశీకృష్ణ మాట్లాడుతూ ఇది మన జిల్లాలో మొట్టమొదటి జీరో కాంట్రాస్ట్ ఎంజియో ప్లాస్టి విజయవంతంగా నిర్వహించి నట్లు తెలియజేశారు. ఈ ప్రక్రియ ద్వారా హృదయ సంబంధిత ఇబ్బందితో బాధపడుతున్న కిడ్నీ వ్యాధిగ్రస్తులకు కాంట్రాస్ట్ ఎలర్జీ ఉన్నవారికి ఎంతగానో సహాయపడుతుందని తెలియజేశారు. ఈ ప్రక్రియలో గుండె వైద్య నిపుణులు డాక్టర్ శబరిగిరీష్, డాక్టర్ శివకృష్ణ, డాక్టర్ సెంథిల్ కుమార్, డాక్టర్ సందీప్ తెలియజేశారు.

## ఉపాధ్యాయులకు సన్మానం




తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండలంలోని బొద్దికూరపాడు మోడల్ ప్రైమరీ ప్రాధమిక పాఠశాలో బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు గురువారం ఘన సన్మానం నిర్వహించారు. విద్యార్థులకు గత ఎనిమిది సంవత్సరాలుగా ఉత్తమ సేవలు అందించిన ఉపాధ్యాయులు శారదా దేవి, శేషుల సేవలను వక్తలు కొనియాడారు. ఉప సర్పంచి పులి ప్రసాద్ రెడ్డి, హెచ్ఎం కె.సుబ్రమణ్యం, ఎన్ఎంసీ చైర్మన్ గుజ్జుల శివా రెడ్డి, రిటైర్డు హెచ్ఎం ఎన్.అంజి రెడ్డి, ఉ పాధ్యాయులు బివిఎన్ శర్మ, ఎం.విజయ కుమారి, హరిత, రేవతి దేవిలు పాల్గొని ఘన సన్మానం చేసారు. సన్మాన గ్రహితలు శారదా దేవి, శేషులు విద్యార్థులకు అభ్యసన సామాగ్రి నోట్ పుస్తకాలు, పెన్, పెన్సిల్లు అందించారు.

## విభజన విభిషిక స్మృతి దివస్ కొవ్వొత్తుల ర్యాలీ




ఒంగోలు, మేజర్ న్యూస్ : విభజన విభిషిక స్మృతి దివస్ కొవ్వొత్తుల ర్యాలీని గురువారం ఒంగోలులో నిర్వహించారు. ఒంగోలులో జరిగిన ర్యాలీలో భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు సెగ్గెం శ్రీనివాసరావు మాట్లాడుతూ 1947 ఆగస్టు 14తారీఖున భారత దేశాన్ని మూడు ముక్కలుగా విభజించి, పశ్చిమపాకిస్తాన్, తూర్పు పాకిస్తాన్ భారత దేశం, ఈ విధంగా విభజన చేసి స్వాతంత్రాన్ని ఇచ్చారు. 14వ తారీఖున జరిగిన ఈ విభజనలో ఎంతోమంది స్వాతంత్ర సమరయోధులు, దేశభక్తులు సామాన్య పౌరులు కొన్ని లక్షల మంది చనిపోవడం, దుర్భరమైన పరిస్థితులను ఎదుర్కోవడం జరిగింది. అటువంటి సమయాన్ని నిరసిస్తూ, విభజన్ కవిభీషక్ దివాస్, కార్యక్రమాన్ని చేపట్టి, ఈ కార్యక్రమంలో కొవ్వొత్తులను చేత పట్టుకొని నిశ్శబ్ద ర్యాలీ, అద్దంకి బస్టాండ్ నుండి ఆర్టీసీ బస్టాండ్ వరకు సాగింది. ఈ కార్యక్రమంలో బిజెపి మాజీజిల్లా అధ్యక్షుడు పీవీ శివారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి మాకినేని అమరశింహం, జిల్లా ఉపాధ్యక్షురాలు ఆషారావు, జిల్లా ట్రెజరర్ భగత్ వినోద్, జిల్లా కార్యదర్శి కాటా రాధాకృష్ణ, దండు శ్రీనివాసరావు, పి తిరుమల, సతీష్, సాయి, రాజేష్ వర్మ తదితరులు పాల్గొన్నారు.



## గృహప్రవేశ వేడుకల్లో జడ్పిటిసి, నాయకులు

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: సి.ఎస్.పురం ఎంపిటిసి యం.వెంకట సుబ్బమ్మ పెద్దన్నల నూతన గృహప్రవేశ వేడుకల్లో వైసిపి జిల్లా ప్రధానకార్యదర్శి ముత్యాల నారాయణరెడ్డి(సర్పంచ్), జడ్పిటిసి మేకల శ్రీనివాసులు యాదవ్, పలువురు నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పెద్దన్న కుటుంబ సభ్యులకు గృహప్రవేశం సందర్భంగా జ్ఞాపికను అందజేసి అభినందన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేకల శ్రీనివాసులు యాదవ్, ముత్యాల నారాయణరెడ్డి, తోట అశోక్ నాయుడు, పులి బ్రదర్స్, బోయిన లక్ష్మయ్య, బి.కొండయ్య, జి.రమణారెడ్డి, రవణయ్య, స్థానికులు పాల్గొన్నారు.


## ఆత్మ రైతులకు శిక్షణ



తాళ్లూరు, మేజర్‌న్యూస్: ఆత్మ వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో రైతులకు రసాయనిక ఎరువుల వాడకం తగ్గించి ప్రకృతి సాగు వైపు పయనించటంపై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. నాగంబొట్లపాలెం రైతు సేవా కేంద్రం పరిధిలో గురువారం వ్యవసాయాధికారి బి.ప్రసాద రావు అధ్యక్షతన శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. దర్శి కృషి విజ్ఞాన కేంద్ర శాస్త్రవేత్త మానస మాట్లాడుతూ పంట సాగులో, అవసరమైన మేరకు రసాయన ఎరువులు వాడకుండా ప్రత్యామ్నాయ పద్ధతులను పాటించి యూరియా వాడకాన్ని తగ్గించాలని కోరారు. ప్రకృతి వ్యవసాయ సాగు పద్ధతుల గురించి వక్తలు వివరించారు. సర్పంచ్ చిమటా సుబ్బారావు, ఆత్మ బిటీఎం శేషారావు, ఎటీఎం రామిరెడ్డి, ప్రకృతి వ్యవసాయ ఐసీఆర్పీలు నరసింహం తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా మోహన్‌రావు కుమారుడి వివాహం

**- టిడిపి నాయకులు ఆశీర్వాదాలు**



పామూరు, మేజర్‌న్యూస్: మండలంలోని వీరభద్రాపురం గ్రామానికి చెందిన గొడుగులూరి మోహన్‌రావు-సరోజిని దంపతుల కుమారుడు గొడుగులూరి మనోహర్-సుమతి వివాహ వేడుకలు గురువారం గుంటూరులోని రెడ్డిపాలెంలో అంగరంగ వైభవంగా జరిగాయి. పూల హారాలు, విద్యుత్ వెలుగుల కాంతులతో మెరిసిన వేదికపై వధూవరులు ఏడు అడుగులు వేసి కొత్త జీవన యాత్రను ప్రారంభించారు. వేడుకలో టిడిపి మండల నాయకులు పువ్వాడి వెంకటేశ్వర్లు (బిల్డర్), పువ్వాడి రామారావు, గొడుగులూరి కిరణ్, పూనాటి వెంకటేశ్వర్లు, గొడుగులూరి మహాలక్ష్మయ్య, గొడుగులూరి సుబ్బారావు తదితరులు పాల్గొని వధూవరులకు ఆశీర్వాదాలు అందించారు.

## ఎండిఎం ఆకస్మిక తనిఖీ



తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండలంలోని బొద్దికూరపాడు మోడల్ ప్రైమరీ పాఠశాలలో డొక్కా సీతమ్మ ఎండీఎంను గురువారం క్లస్టర్ చైర్మన్ సుబ్బారావు ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. భోజనం రుచి చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. పాఠశాల చైర్మన్ శివారెడ్డి వివాహ వార్షికోత్సవం సందర్భంగా విద్యార్థులకు స్వీటు, హాట్ అందించారు. హెచ్ఎం సుబ్రమణ్యం చారి పాల్గొన్నారు.